మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శుక్రవారం | 11-07-2025 | సంపుటి : 14 | సంచిక :35 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Friday | 11-07-2025 | Volume :14 | Issue:35 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## వైద్య పరీక్షలు పూర్తి..

### ఇంటికి చేరుకున్న మాజీ సీఎం



హైదరాబాద్, జులై 10: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు యశోద ఆసుపత్రిలో వైద్య పరీక్షలు పూర్తయ్యాయి. దీంతో సోమాజిగూడలోని యశోద ఆసుపత్రి నుంచి ఆయన్ని వైద్యులు డిశ్చార్జ్ చేశారు. అనంతరం హైదరాబాద్‌లో నందినగర్‌లోని ఆయన నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట కుటుంబ సభ్యులు ఉన్నారు.వైద్యుల సూచనలతో గురువారం ఉదయం సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో కేసీఆర్ చేరారు. దీంతో ఆయనకు మరోసారి వైద్యులు పరీక్షలు నిర్వహించారు. అసలు అయితే.. జులై 3వ తేదీన కేసీఆర్ అనారోగ్యంతో సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో చేరారు. ఆ సమయంలో బ్లడ్ షుగర్, సోడియం స్థాయిలు పరిశీలించేందుకు రెండు రోజుల పాటు ఆసుపత్రిలో ఉండాలంటూ ఆయనకు వైద్యులు సూచించారు.దీంతో ఆయన యశోదలో చేరారు. ఆరోగ్యం కుదుటపడడంతో రెండు రోజులకే అంటే.. జులై 5వ తేదీన ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఈ సందర్భంగా వారం రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని.. ఆ తర్వాత మరోసారి వైద్య పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుందని మాజీ సీఎం కేసీఆర్‌కు వైద్యులు సూచించారు. దాంతో వైద్య పరీక్షల కోసం కేసీఆర్ మళ్లీ ఈ రోజు యశోద ఆసుపత్రికి వెళ్లారు.మరోవైపు జూన్ 11వ తేదీన కాళేశ్వరం ప్రాజెక్ట్ విచారణ కమిషన్ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట హాజరయ్యారు. ఆ సమయంలో ఆయన అనారోగ్యంతో ఉన్నారు. ఈ కమిషన్ ఎదుట హాజరైన వెంటనే ఆయన ఎర్రవల్లిలోని తన ఫామ్‌హౌస్‌కు వెళ్లిపోయారు. ఆ తర్వాత తీవ్ర జ్వరం,

2లో

## నేడు తెలంగాణ

# మంత్రి వర్గ సమావేశం



ఇవాళ తెలంగాణ కేబినెట్ కీలక సమావేశం జరగనుంది. గత మంత్రివర్గ నిర్ణయాలపై సమీక్షించడం ఈ భేటీ ప్రధాన అజెండాగా తెలుస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు 18 మంత్రివర్గ సమావేశాలు జరిగాయి. ఈ భేటీల్లో 327 నిర్ణయాలు తీసుకున్నారు. వీటిల్లో ఎన్ని అమలయ్యాయి.. ఎన్ని నిలిచిపోయాయి అనే దానిపై మెయిన్‌గా ఫోకస్ పెట్టనుంది కేబినెట్. ఆలస్యమైన నిర్ణయానికి బాధ్యులెవరు? అమలులో ఎందుకు జాప్యం జరుగుతోంది.. అసలు కార్యాచరణ మొదలుపెట్టారా లేదా.. ఇలా అన్ని విషయాలపై సమీక్ష నిర్వహించనున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. మంత్రి దగ్గర నుంచి అధికారుల వరకు ఎవరి దగ్గర సమస్య ఉందో దానిపై యాక్షన్ టేకెన్ రిపోర్ట్ రూపొందించనున్నారు సీఎం. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ సవరణ చట్టం, ఉద్యోగాల భర్తీ, రేషన్ కార్డుల జారీ, బీసీ రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు, గోశాలల నిర్మాణం, మహిళల కోసం మరిన్ని కార్యక్రమాలు..తదితర అంశాలపైనా మంత్రివర్గ సమావేశంలో చర్చించనున్నట్లు తెలుస్తోంది.

గత సమావేశంలో ప్రతి మూడు నెలలకోసారి క్యాబినెట్ సమావేశాన్ని 'స్టేటస్ రిపోర్ట్ మీటింగ్'గా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో గత సమావేశాల 'యాక్షన్ టేకెన్ రిపోర్ట్'ను ఈ భేటీలో సమర్పించి చర్చించే అవకాశాలున్నట్లు సమాచారం. మేడిగడ్డ బ్యారేజీలో మరమ్మతులపై ఎన్‌డీఎస్‌ఏ, విజిలెన్స్ ఇచ్చిన నివేదికలపై చర్చించే అవకాశాలున్నట్లు సమాచారం.

హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 30 నాటికి స్థానిక సంస్థల ఎన్నికలను పూర్తి చేయాల్సి ఉంది. అయితే, పంచాయతీ రాజ్ చట్టం 2018ని ప్రభుత్వం సవరించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సి ఉంది. ఇటీవలే పంచాయతీ రాజ్- 2025 చట్ట సవరణ బిల్లును అసెంబ్లీ ద్వారా రేవంత్ సర్కార్ ఆమోదింపజేసింది. ఇందులో 23.81 శాతం నుంచి 42 శాతానికి పెంచుతూ చట్టాన్ని సవరించారు.

అయితే, రిజర్వేషన్ల పరిమితి 50 శాతం దాటుతుండటంతో రాజ్యాంగ సవరణ చేయాల్సి ఉంది. ఇందు కోసం రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బిల్లును కేంద్రానికి పంపడం జరిగింది. దీనికి రాష్ట్రపతి ఆమోద ముద్ర పడితేనే తప్ప 42 శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేయడం సాధ్యం కాదు. ఇటీవలే ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహించి ఆ వివరాలను బయటపెట్టింది. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాల్సి ఉంది. ఈ రిజర్వేషన్ల అమలు ఎలా, స్థానిక సంస్థలను ఎప్పుడు నిర్వహించాలి అన్న అంశాలపైనే ప్రధానంగా రాష్ట్ర మంత్రివర్గం చర్చ చేయనుంది.

వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో వర్షాలు, వరదలను ఎదుర్కొనేందుకు, అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు యంత్రాంగాన్ని సన్నద్ధం చేయడంపైన ఈ క్యాబినెట్ సమావేశంలో చర్చ జరగవచ్చు. వరద ముంపు ప్రాంతాలను అప్రమత్తం చేయడం, అవసరమైన సహాయక చర్యల ప్రణాళికలు, విపత్తు నిర్వహణ యాక్షన్ ప్లాన్, సహాయక బృందాల సన్నద్ధత వంటి అంశాలపైన మంత్రివర్గం చర్చ చేయనుంది.

## ఢిల్లీలో భూకంపం..

# భయంతో జనాలు పరుగులు..



దేశంలో మరోసారి భూకంపం భయభ్రాంతులకు గురి చేసింది. ఢిల్లీ %చీజ=% లో బలమైన భూకంపం సంభవించింది. గురువారం ఉదయం 9:04 గంటలకు భూమి అకస్మాత్తుగా కంపించడం ప్రారంభించింది. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.1గా నమోదైనట్లు అధికారులు అంచనా వేశారు. ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్‌లలో దాదాపు 10 సెకన్ల పాటు భూకంప ప్రకంపనలు సంభవించాయి.ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్, గురుగ్రామ్, భివానీ, ఝజ్జర్, బహదూర్‌గఢ్ సహా అనేక నగరాల్లో భూకంప ప్రకంపనలు సంభవించాయి. భూకంప కేంద్రం హర్యానాలోని ఝజ్జర్‌లో ఉందని చెబుతున్నారు.భూకంప కేంద్రం పశ్చిమ ఢిల్లీకి కేవలం 51 కిలో మీటర్ల దూరంలో ఉందని, రాజస్థాన్, యూపీలోని పలు ప్రదేశాల్లోనూ భూమి కంపించిందని అధికారులు తెలిపారు. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని తెలిపారు.ఇదిలా ఉండగా, అధికారిక సమాచారం ప్రకారం, ఆగస్టు 27, 1960న దేశ రాజధాని ఢిల్లీలో అతిపెద్ద భూకంపం వచ్చింది. ఆ సమయంలో ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో ఉదయం వేళ భూకంపం ప్రకంపనలు సంభవించాయి. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజ, ఇతర భూకంప రికార్డుల ప్రకారం, ఈ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 5.6 నమోదైంది. ఈ భూకంపం కేంద్రం ఢిల్లీ సమీపంలోనే ఉంది. ఈ భూకంపం నగరాన్ని చాలా దెబ్బతీసింది.

# వైన్ షాపులు బంద్..




హైదరాబాద్, జులై 10: మందు బాబులకు తెలంగాణ ప్రభుత్వం షాక్ ఇచ్చింది. రెండు రోజుల పాటు వైన్ షాపులు బంద్ చేస్తున్నట్లు వెల్లడించింది. హైదరాబాద్ మహానగరంలోని సికింద్రాబాద్‌లో బోనాల సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. ఈ మేరకు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. జులై 13వ తేదీ ఉదయం 6:00 నుండి 15వ తేదీ ఉదయం 6:00 గంటల వరకు సెంట్రల్, ఈస్ట్, వెస్ట్ హైదరాబాద్ పరిధిలోని వైన్స్ షాపులు, బార్లు బంద్ ఉంటాయని జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.సికింద్రాబాద్‌లోని ఉజ్జయినీ మహంకాళి జాతర (బోనాలు) సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సెంట్రల్ జోన్ పరిధిలో గాంధీ నగర్ డివిజన్.. అలాగే ఈస్ట్ జోన్ పరిధిలో చిలకలగూడ డివిజన్‌లోని చిలకలగూడ, లాలాగూడ, వారాసిగూడ.. అదే విధంగా నార్త్ జోన్ పరిధిలో బేగంపేట డివిజన్, గోపాలపురం డివిజన్ పరిధిలో గోపాలపురం, తుకారాం గేట్, మారేడుపల్లితోపాటు మహంకాళి డివిజన్ అంటే.. మహంకాళి, రామ్‌గోపాల్‌పేట, మోండా మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్యం షాపులన్నీ మూసి ఉంటాయని ఆ ఉత్తర్వుల్లో వివరించారు. ఆషాఢ మాసం ప్రారంభమైంది. తెలంగాణలో బోనాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. బోనాలు నేపథ్యంలో ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది. నగరంలోని ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేశారు.

## నోబెల్ ప్రైజ్ ఇవ్వాలన్న కేజ్రీవాల్.



అరవింద్ కేజ్రీవాల్.. ఢిల్లీలో తన పార్టీ ఘోర ఓటమి తర్వాత కొద్దిగా సైలెంట్ అయ్యారు. అవినీతి అంతం చేస్తామని పార్టీ పెట్టిన ఆయన.. అదే అవినీతి ఆరోపణలతో జైలుకెళ్లడం గమనార్హం. ఎన్నికల్లో ఓడిపోయినప్పటి

2లో

## డీఎంఎఫ్‌ను మిషన్ మోడ్‌లో

# ముందుకు తీసుకెళ్లండి



న్యూఢిల్లీ, జూలై 10 డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్(డీఎంఎఫ)ను ఆయా జిల్లాల కలెక్టర్లు మిషన్ మోడ్‌లో ముందుకు తీసుకెళ్లాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి సూచించారు. యాస్పిరేషనల్ జిల్లాల అభివృద్ధి కోసం కలెక్టర్ల వద్ద రూ.32 వేల కోట్లున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని మైనింగ్ ప్రాంతాల్లోని ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. బుధవారం ఢిల్లీలో జరిగిన డీఎంఎఫ్ వర్క్‌షాపులో కిషన్ రెడ్డి మాట్లాడారు. దేశవ్యాప్తంగా 646 డీఎంఎఫలుండగా.. వాటిలో సుమారు రూ.లక్ష కోట్లు జమ చేశామని, దాదాపు రూ.90 వేల కోట్లు అభివృద్ధి పనుల కోసం మంజూరు చేశామని తెలిపారు. యాస్పిరేషనల్ జిల్లాల కోసం ప్రత్యేకంగా ప్రారంభించిన 'యాస్పిరేషనల్ డీఎంఎఫ్ ప్రోగ్రాం'లో భాగంగా ఆరోగ్యం, పోషకాహారం, విద్య, వ్యవసాయం, మౌలిక సదుపాయాల కల్పనకు [illegible] ప్రాధాన్యమిచ్చామన్నారు.

2లో

## కలకలం రేపుతోన్న సంజయ్ గాంధీ ఫ్లాష్‌బ్యాక్ పోస్ట్



ఇంటర్నెట్ డెస్క్: కాంగ్రెస్ నాయకత్వంతో తనకున్న విభేదాలను మరింత పెంచే అవకాశం ఉన్న మరో చర్యకు ఉపక్రమించారు ఆ పార్టీ సీనియర్ నాయకుడు, ఎంపీ శశి థరూర్. 1975లో ఇందిరా గాంధీ ప్రభుత్వం విధించిన అత్యవసర పరిస్థితిపై ఒక వ్యాసం రాసిన ఆయన, అత్యవసర పరిస్థితి సమయంలో జరిగిన అతిక్రమణలను, వాటి నుండి మనం నేర్చుకోవలసిన పాఠాలు అంటూ తన అభిప్రాయాల్ని సదరు వ్యాసంలో వ్యక్తపరిచారు.

2లో

# వైద్య పరీక్షలు పూర్తి.. ఇంటికి చేరుకున్న మాజీ సీఎం

జలుబు, గొంతు నొప్పి తదితర సమస్యలతో ఆయన బాధపడుతున్నారు.
ఈ నేపథ్యంలో జులై 3వ తేదీన ఆయన ఎర్రవల్లి నుంచి నేరుగా నందినగర్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. అక్కడ ఆయనకు వైద్యులు పరీక్షలు నిర్వహించారు. అయితే మరిన్ని పరీక్షలు నిర్వహించాల్సి ఉందని.. దీంతో ఆసుపత్రిలో చేరాలంటూ ఆయనకు వైద్యులు సూచించారు. దాంతో ఆయన యశోద ఆసుపత్రిలో చేరిన విషయం విదితమే.

# కలకలం రేపుతోన్న సంజయ్ గాంధీ ఫ్లాష్‌బ్యాక్ పోస్ట్

అంతేకాదు, ఆ అతిక్రమణలను ఎలా తక్కువగా చూపించారో కూడా థరూర్ ఎత్తి చూపారు. ఇది తన పార్టీ సహచరులను లక్ష్యంగా చేసుకునేదిగా ఉండటం కాంగ్రెస్ పార్టీలో మరింత కలవర పాటుకు కారణమవుతోంది.ఇలా ఉండగా, 2014లో నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జూన్ 25 – అత్యవసర పరిస్థితి ప్రకటించిన రోజును 'సంవిధాన్ హత్య దివస్'గా పాటించడం ప్రారంభించారు. అంతేకాదు, ఈ ఏడాది ఆ రోజుకు మరింత ప్రాచుర్యం దక్కేలా మోదీ సర్కారు కార్యక్రమాలు కూడా చేపట్టింది. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ తన హయాంలో దేశ వ్యాప్తంగా ప్రకటించిన అత్యవసరపరిస్థితి.. ఆ క్రమంలో జరిగిన అరాచకాలను భావి భారతావనికి చాటిచెప్పాలని చూస్తోంది మోదీ సర్కారు. అయితే, ఇప్పుడు ఇదే అంశం మీద స్వంత కాంగ్రెస్ పార్టీ ఎంపీ అయిన శశిథరూర్ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ఏమాత్రం మింగుడు పడేవికావు. ఇప్పటికే మోదీ సర్కారుకు మద్దతు తెలుపుతున్నారంటూ శశిథరూర్ మీద కాంగ్రెస్ హై కమాండ్ గుర్రుగా ఉన్న సంగతి తెలిసిందే.ఒక వైపు బీజేపీ చేస్తున్న జూన్ 25 అత్యవసర పరిస్థితి ప్రచారాన్ని కాంగ్రెస్ తిప్పికొట్టే ప్రయత్నాలు చేస్తోంది. అది 'అప్రకటిత అత్యవసర పరిస్థితి' అంటూ కవర్ చేసుకుంటోంది కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు సాక్షాత్తూ ఆ పార్టీ సీనియర్ నేత అయిన శశిథరూర్ అదే అంశంపై కాంగ్రెస్ పార్టీని ఇరుకునపెట్టేలా మాట్లాడుతుండటం పరిస్థితిని మరింత దిగజారుస్తోంది. ఇక, దేశంలో అత్యవసర పరిస్థితి విధించి ఇటీవల 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఓ మలయాళ డైలీకి శశిథరూర్ తాజాగా ఒక వ్యాసం రాశారు. ఆ వ్యాసంలో అప్పటి పరిస్థితుల్ని ప్రస్తావించారు శశిథరూర్.ఆ వ్యాసంలో.. భారతదేశ చరిత్రలో ఎమర్జెన్సీ రోజులను కేవలం చీకటి అధ్యాయంగా మాత్రమే గుర్తుంచుకోకూడదన్న శశిథరూర్.. దాన్నుంచి నేర్చుకోవాల్సిన పాఠాలు చాలానే ఉన్నాయన్నారు. ఎమర్జెన్సీ టైంలో సంజయ్ గాంధీ వ్యవహరించిన తీరును శశిథరూర్ బయటపెట్టారు. నాడు ఆయన బలవంతంగా జరిపించిన కుటుంబ నియంత్రణ (వాసెక్టమీ) ఆపరేషన్లను ఎవరూ మర్చిపోలేరన్నారు. 1975 జూన్ 25 నుంచి 1977 మార్చి 21 వరకు దాదాపు రెండేళ్ల పాటు దేశంలో విధించిన ఎమర్జెన్సీ కాలంలో అదుపులేని శక్తి నిరంకుశత్వం రాజ్యమేలిందన్నారు. ఆ తర్వాత సదరు చర్యల్ని 'దురదృష్టకరంగా' అభివర్ణించినప్పటికీ.. ఆ రోజులను ఎవరూ మర్చిపోలేరని థరూర్ రాసుకొచ్చారు.ప్రస్తుతం మనం స్వావలంబనతో ముందుకుసాగుతున్నాం. ఎమర్జెన్సీ కాలం ఇప్పుడున్న ఇండియాలా లేదు. ఆ సమయంలో ఢిల్లీ లాంటి ప్రాంతాల్లో మురికివాడలను నిర్దాక్షిణ్యంగా నాశనం చేశారు. వేలాది మంది అభాగ్యుల్ని నిరాశ్రయులుగా మిగిల్చారు. వారి సంక్షేమం గురించి పట్టించుకోలేదు. ప్రాథమిక హక్కులను అణగదొక్కారు. భావ ప్రకటనా స్వేచ్ఛను అడ్డుకున్నారు. ఇవన్నీ భారత రాజకీయాల్లో మాయని మచ్చగా మిగిలాయని థరూర్ తన వ్యాసంలో ప్రస్తావించారు.

# డీఎంఎఫ్‌ను మిషన్ మోడ్‌లో ముందుకు తీసుకెళ్లండి

ప్రస్తుతం దేశంలోని 112 యాస్పిరేషనల్ జిల్లాల్లో 106 డీఎంఎఫ్ యాస్పిరేషనల్ జిల్లాలున్నాయని తెలిపారు. ఆయా జిల్లాల కలెక్టర్ల వద్ద ఉన్న రూ.32 వేల కోట్ల నిధుల సద్వినియోగానికి ప్రణాళికలు రూపొందించాలని, ఇందులో స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజల సలహాలు, సూచనలు తీసుకోవాలని సూచించారు.డీఎంఎఫ్‌తోపాటు సీఎస్ఆర్, ప్రభుత్వ పథకాలు, మైన్ మూసివేతకు సంబంధించిన కార్యక్రమాలను ఒకే వేదికపైకి తీసుకురావాలని చెప్పారు. డీఎంఎఫ్ ఎగ్జిబిషన్లలో స్వయం సహాయక సంఘాలు, మహిళలు, యువతను భాగస్వామ్యం చేయాలన్నారు. దేశంలో 70శాతం విద్యుత్ బొగ్గు ద్వారానే ఉత్పత్తి అవుతోందని, తద్వారా రాయల్టీగా వచ్చే నిధులను డీఎంఎఫ్ ద్వారా స్థానిక ప్రజల సంక్షేమానికి వినియోగించాలని సూచించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా అన్ని రాష్ట్రాల్లో డీఎంఎఫ్ ద్వారా విస్తృతంగా కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఇటీవలే తెలంగాణ సవరించిన డీఎంఎఫ్ సూచనలు అమలు చేస్తోందన్నారు. రాజకీయ జోక్యానికి తావులేకుండా మైనింగ్ ప్రభావిత ప్రాంతాలకు న్యాయం చేసేందుకు ప్రజాప్రతినిధులతో కలెక్టర్లు సమన్వయం చేసుకుని కార్యక్రమాలు చేపట్టాలని, అక్రమ మైనింగ్‌ను అరికట్టడంలో ఇదెంతో ఉపయోగకరమన్న అభిప్రాయం వ్యక్తంచేశారు. తర్వాత రాష్ట్రాల పనితీరును అభినందిస్తూ ప్రశంసపత్రాలు అందజేశారు. అంతకు ముందు జన్‌పథ్‌లో ఏర్పాటు చేసిన డీఎంఎఫ్ ఎగ్జిబిషన్‌ను కేంద్రమంత్రి ప్రారంభించారు.

# నోబెల్ ప్రైజ్ ఇవ్వాలన్న కేజ్రీవాల్.

నుంచి అప్పుడప్పుడు పార్టీ కార్యక్రమాల్లో కనిపిస్తున్నారు కేజ్రీవాల్. ఈ క్రమంలో ఓ సభలో పాల్గొన్న ఆయన సంచలన వ్యాఖ్యలు చేసి రాజకీయ దుమారం రేపారు. ఈ వ్యాఖ్యలకు బీజేపీ సైతం అదే స్థాయిలో కౌంటర్ ఇచ్చింది. తన పాలనకుగానూ తనకు నోబెల్ బహుమతి ఇవ్వాలని అన్నారు. "ది కేజ్రీవాల్ మోడల్" అనే పుస్తకం పంజాబీ ఎడిషన్ ఆవిష్కరణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేజ్రీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆప్ అధికారంలో ఉన్నప్పుడు కేంద్రం తన పనిని పదే పదే అడ్డుకోవాలని చూసినా.. తాము సమర్థంగా పనిచేశామన్నారు. లెఫ్టినెంట్ గవర్నర్ తమ పథకాలను వ్యతిరేకించి, ఎన్నో ఇబ్బందులు పెట్టినా.. ప్రజలకు మంచి పాలన అందించామని.. అందుకు గానూ తనకు నోబెల్ బహుమతి ఇవ్వాలని చెప్పారు.
గత ప్రభుత్వాలు నిధులు లేవని చెప్పినా.. ఢిల్లీలో విద్యావ్యవస్థను బలోపేతం చేసిన ఘనత ఆప్‌దే నని కేజ్రీవాల్ అన్నారు. గత ప్రభుత్వాల అవినీతిని అరికట్టడం వల్లే పేదలకు ఉచిత విద్యుత్‌తో పాటు ఎన్నో పథకాల అందించామని చెప్పారు. ప్రస్తుత బీజేపీ నేతలు దోపిడిపై తప్ప.. ప్రజాసమస్యలపై ఫోకస్ పెట్టడం లేదని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఢిల్లీలో పాలన గాడి తప్పిందని ఆరోపించారు. మొహల్లా క్లినిక్‌లను మూసివేశారని.. ఉచిత విద్యుత్, 20వేల లీటర్ల ఉచిత నీరు పథకాలను సరిగ్గా అమలుచేయడం మండిపడ్డారు.ఈ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా మండిపడింది. అవినీతిలో కేజ్రీవాల్‌కు నోబెల్ బహుమతి ఇవ్వాలంటూ సెటైర్ వేసింది. కేజ్రీవాల్ తనకు నోబెల్ బహుమతి ఇవ్వాలని అనడం హాస్యాస్పదమని ఢిల్లీ బీజేపీ చీఫ్ వీరేంద్ర సచ్‌దేవా అన్నారు. అసమర్థత, అరాచకం, అవినీతి అనే విభాగాలు ఉంటే కేజ్రీవాల్‌కు కచ్చితంగా నోబెల్ బహుమతి వచ్చేదని ఎద్దేవా చేశారు. ఆప్ పాలనలో జరిగిన కుంభకోణాలను ప్రజలు ఇంకా మరిచిపోలేదని చెప్పారు. తన అధికార నివాసం కోసం కోట్ల ప్రజాధనాన్ని వృథా చేశారని ఆరోపించారు. అయితే ప్రజలు బీజేపీ ఇచ్చిన హామీల అమలు కోసం ఎదురుచూస్తున్నారని..

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ





**వరంగల్ జులై 10 నమస్తే హైదరాబాద్** భద్రకాళీ శాకాంబరీ నవరాత్రి మహోత్సవాల సందర్భంగా నేడు అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ వరంగల్ భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్నారు.
ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో మంత్రి కొండా సురేఖ ఘన స్వాగతం పలికారు.

అనంతరం మంత్రి కొండా సురేఖ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని పూజించిన మంత్రి కొండా సురేఖ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో మరింత ముందుకు పోవాలని మంత్రి కొండా సురేఖ ప్రార్థించారు.

# వృక్షో రక్షతి రక్షితః చెట్లను రక్షిస్తే అవి మనలను రక్షిస్తాయి

## నార్ల గిరి రామలింగం మాజీ కార్పొరేటర్ ,బి జె పీ జిల్లా సీనియర్ నాయకులు

**కాజీపేట జులై 10 నమస్తే హైదరాబాద్** కాజిపేట్ లోని వెంకటలక్ష్మి కూరగాయల మార్కెట్లో అలాగే గోశాల ఆవరణలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ నార్ల గిరి రామలింగం ఆధ్వర్యంలో పర్యావరణాన్ని రక్షించాలని ఉద్దేశంతో సురేష్ దంపతులు మొక్కలను అందజేశారు.
ఈ సందర్భంగా నార్లగిరి రామలింగం మాట్లతూ..
వృక్షో రక్షతి రక్షితః" అనేది ఒక సంస్కృత శ్లోకం, దీని అర్థం "చెట్లను రక్షిస్తే అవి మనలను రక్షిస్తాయి". ఇది ప్రకృతిని, ముఖ్యంగా వృక్షాలను రక్షించాల్సిన అవసరాన్ని గుర్తుచేసే ఒక సూక్తి.
ప్రస్తుత జీవన విధానంలో చోటుచేసుకుంటున్న వాతావరణ మార్పులను చూస్తుంటే.. ప్రక్రుతి ఎప్పుడూ ఎలాంటి విపత్తు వస్తుందో అని భయం భయంగా జీవితం గడపాల్సి వస్తుంది అని
"వృక్షో రక్షతి రక్షితః" అనే సూక్తి ద్వారా, వృక్షాలను సంరక్షించడం ద్వారా, మనం మన స్వంత జీవితాలను మరియు భవిష్యత్తును కూడా సురక్షితంగా ఉంచుకుంటామని చెట్లు లేకపోతే, మనకు స్వచ్ఛమైన గాలి, నీరు, ఆహారం ఉండవు, తద్వారా మానవ మనుగడ ప్రమాదంలో పడుతుంది.
అన్నారు.



మొక్కలను కుటుంబ సభ్యులతో సురేష్ దంపతులు లతో నటించారు
ఈ కార్యక్రమానికి మార్కెట్ అధ్యక్షుడు నిషాని బిక్షపతి కుమార్ ,నాగరాజు, కొమరమ్మ ,రాజేశ్వరి, స్వరూప ,రామక్క ,వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో గురువులకు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది



## – హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్

**ఉప్పల్, జూలై 10 ( నమస్తే హైదరాబాద్ ):** హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ గురుపౌర్ణమి సందర్భంగా హబ్సిగూడ డివిజన్ లోని జై సంతోష్ నగర్ ప్రాథమిక పాఠశాలలో హబ్సిగూడ డివిజన్ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు సాదినేని గీత ఆధ్వర్యంలో గురువులను సన్మానించి సత్కరించి పిల్లలకు నోట్ పుస్తకాలు పెన్నులు పెన్సిళ్లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ మాట్లాడుతూ సమాజంలో గురువులకు ప్రత్యేకమైన గుర్తింపు ఉందని ,పిల్లలందరికీ మంచిగా విద్యాబుద్ధులు నేర్పించి ప్రయోజకులను చేసి మన దేశాన్ని మన ధర్మాన్ని కాపాడే పౌరులుగా తీర్చిదిద్దాలని గురువులను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి,చింతకింది ప్రవీణ్, స్థానికులు ప్రదీప్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి,బరత్ జీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బండి పద్మ,కొండేరు స్రవంతి, బానోతు రమేష్ నాయక్, అల్కాపురి సురేష్ ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గం ప్రజలకు గురుపౌర్ణిమ శుభాకాంక్షలు : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, జూలై 10 ( నమస్తే హైదరాబాద్ ):** చిల్కానగర్, ఉప్పల్ డివిజన్ల పరిధిలోని ధర్మపురి కాలనీ, సరస్వతి నగర్ కాలనీ లోని సాయి బాబా దేవాలయం లో గురు పూర్ణిమ సందర్బంగా జరిగిన ప్రత్యేక పూజలో అన్నదాన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బి ఆర్ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి ,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు



కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గురువులను సత్కరించిన న్యూ హేమానగర్ కాలనీ అధ్యక్షులు రాజేష్, కాలనీవాసులు



**హైదరాబాద్, జూలై 10 ( నమస్తే హైదరాబాద్):**
గురుపౌర్ణమి సందర్భంగా యోగ గురువులు
చంద్రమౌళి, మాక్డోల్ కాలనీ అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి లను న్యూ హేమానగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు కటకం రాజేష్ ఆధ్వర్యంలో కాలనీవాసులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కటకం రాజేష్ మాట్లాడుతూ గురువు లేనిదే ఏది లేదని వారి శిక్షణలోనే ప్రతి ఒక్కరూ సమాజానికి దోహదపడేలా తయారవుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే గురువు ప్రసాద్,మోహన్ రావు, కోడం రమేశ్, బండి రోశయ్య, ఉర్మిళ,ఈదుల రేణుకా, మునిదేవీ, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ పంచిన పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ జూలై 10 ( నమస్తే హైదరాబాద్ ):** గురుపౌర్ణమి సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు పడమటి మల్లారెడ్డి ఆధ్వర్యంలో వాసవి మిత్ర మండలి సహకారంతో వంపుగూడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్ పంచడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ– గురు పౌర్ణమి రోజు పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంచడం శుభదాయకమని, ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరుకుంటున్నానని, వాసవి మిత్రమండలి సభ్యులను, పడమటి మల్లారెడ్డి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవి మిత్ర మండలి సభ్యులు పెద్ది నాగరాజు, రెబెల్లి శ్రీనివాస్, రామిని తిరుమలేష్, గంప కృష్ణ, వై వి యు నాగేశ్వర్ రావ్, బాచెల్లి నవీన్, చంద్రగిరి తారకేశ్వర్, తండే శివ, సముద్రాల హరినాథ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చర్లపల్లి మాజీ కార్పొరేటర్ ధన్ పాల్ రెడ్డి , కాప్రా డివిజన్ అధ్యక్షులు నాగ శేషు ,మాజీ కౌన్సిలర్ రాజేందర్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంజి రెడ్డి , పెద్ది నాగరాజు ,

మేడ్చల్ మల్కాజ్గిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, డైరెక్టర్ పూర్ణ యాదవ్ ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశాంత్ గౌడ్, కాంగ్రెస్ మహిళా నాయకురాలు జ్యోతి , లక్ష్మీ , నాయకులు పి పవన్ కుమార్, జి సత్యనారాయణ, వినోద్ ,నరేందర్ గౌడ్ ,శ్రీధర్ రెడ్డి, తన్నీరు శ్రీహరి,నాగరాజు, రాకేష్ యాదవ్, మురళి, ఆరీఫ్, ఇమ్రాన్, షాబుద్దీన్ ,సంతోష్ చారి,ఆకుల సంతోష్, మనోజ్, అభి, రాజన్, రాజు, నాగరాజు యాదవ్, వంపుగూడ గ్రామ పెద్దలు లక్ష్మణ్ యాదవ్, బాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,హరీష్ యాదవ్ ధర్మేందర్ రెడ్డి. పాఠశాల ఉపాధ్యాయులు హెచ్ఎం వసంత , పద్మావతి , ఉ మా తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డికి శుభాకాంక్షలు సత్యవరం మధుకర్



**కాజీపేట జూలై 10 (నమస్తే హైదరాబాద్):** తెలంగాణ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎంపికై సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా జంగా రాఘవ రెడ్డి గారిని సత్యవరం మధుకర్ కలసి శుభాకాంక్షలు తెలియజేశారు ..ఈ సందర్భంగా సత్యవరం మధుకర్ మాట్లాడుతూ..
అనునిత్యం ప్రజల శ్రేయస్సు కోరే వ్యక్తి రైతులకి నేనున్నానని సేవ చేసే వ్యక్తి కార్యకర్తలకి ఏ కష్టం వచ్చినా ముందుండి నిలబడే మా నాయకుడు
జంగా రాఘవరెడ్డి అని కొనియాడారు.

# హెచ్ సి ఏ అధ్యక్షుడు జగన్ మోహన్ రావుతో పాటు , ప్యానెల్ ను బర్తరఫ్ చేసి పూర్తిగా ప్రక్షాళన చేయాలి

### వాచ్ సి ఏ. అవినీతి, అక్రమాలపై విచారణ జరిపి
### బాద్యులను కఠినంగా శిక్షించాలి
### అనగంటి వెంకటేష్ డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి







**ఉప్పల్, జూలై 10 ( నమస్తే హైదరాబాద్ ):**
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ లో అవినీతి, అక్రమాలకు పాల్పిడిన హెచ్ సి ఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావు,సీఈఓ, సెక్రటరీ, ప్యానెల్ సభ్యులను బర్తరఫ్ చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం ఉప్పల్ లో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కార్యాలయం ముందు అవినీతి అక్రమాలకు పాల్పడిన హెచ్సీఏ అధ్యక్షుడు జగన్మోహన్రావు తో పాటు ప్యానల్ సభ్యులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని హెచ్సిఏ ను పూర్తిగా ప్రక్షాళన చేయాలని ధర్నా నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి అక్రమాలకు నిలయంగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మారిందాన్నారు. ఐపీఎల్ టికెట్ల నుండి స్టేడియంలో జరిగిన అనేక అవినీతి అక్రమాల వరకు హెచ్సీఏ అధ్యక్షుడు జగన్మోహన్రావు ప్రమేయం ఉందన్నారు. నకిలీ పత్రాలను సృష్టించి క్లబ్బులను ఏర్పాటు చేసి అధ్యక్షుడు అయ్యారన్న ఆరోపణలు అధ్యక్షుడు జగన్మోహన్ రావు పై ఉన్నాయి. ఐపీఎల్ మ్యాచ్లు జరుగుతున్న సందర్భంలో అధ్యక్షుడిగా తన ఆధిపత్యాన్ని చెలాయించుకొని టికెట్ల గోల్మాల్ విషయంలో అదేవిధంగా స్టేడియం లో జరిగిన పనుల ఏర్పాట్ల విషయంలో అనేక అవినీతి ఆక్రమాలకు పాల్పడ్డారు. మొదటినుంచి హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ వివాదాలకు కారణమవుతుందన్నారు. తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం హెచ్సిఏ కార్యకలాపాలపై పర్యవేక్షణ పెట్టాల్సిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అనేక అవినీతి అక్రమాలకు పాల్పడిన హెచ్సీఏ అధ్యక్షుడు జగన్మోహన్రావుతో పాటు మొత్తం ప్యానల్ ను బర్తరఫ్ చేసి పూర్తిగా ప్రక్షాళన చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా విచారణ చేపట్టి భాద్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇందులో ప్రమేయం ఉన్నా చక్ర క్రికెట్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కవిత రాజేంద్ర యాదవ్ లపై కూడా కఠినమైన చర్యలు తీసుకొని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా హెచ్సీఏను తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక్క హైదరాబాద్ లోనే 30 క్లబ్ లు ఉన్నాయి వాటిని రద్దు చేసి రాష్ట్రంలో 33 జిల్లాలకు జిల్లా స్థాయి లో క్లబ్ లు ఏర్పాటు చేసి గ్రామీణ స్థాయి క్రీడకారులకి క్రికెట్ కోచింగ్ ఇచ్చి వారిని ప్రోత్సహించాలని కొరరు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యక్షంగా క్రీడాభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ ధర్నా కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండి జావీద్, రాష్ట్ర నాయకులు ఆరేల్ మూర్తి, కె.విజయ్, రాజు,రవి,నాగరాజు, ప్రశాంత్, శివ తదితరులు పాల్గొన్నారు.

# గురుపౌర్ణమి ఉత్సవాల్లో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్



**ఉప్పల్, జూలై 10 ( నమస్తే హైదరాబాద్ ):**మల్లాపూర్ డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీ లోని శ్రీ గణేష్ సాయిబాబా దత్తాత్రేయ దేవస్థానంలో గురువారం జరిగిన గురుపౌర్ణమి ఉత్సవాల్లో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో నెమలి రవి కుమార్ ,సీతాల వీరాస్వామి ,సత్తయ్య ,గోవర్ధన్ రెడ్డి ,కాటం గౌడ్ ,నెమలి శ్రవణ్ ,నెమలి సందీప్ ,నర్సింహా ,ఉపేందర్ ,నాగరాజ్ ,శ్రీనివాస్ ,సూరజ్ ,సాయి ,దేవస్థాన కమిటీ సభ్యులు,ఆలయ సేవకులు,తదితరులు పాల్గొన్నారు.

# నాచారం మహంకాళి దేవాలయం నూతన కమిటీని సన్మానించిన పరమేశ్వర్ రెడ్డి




**ఉప్పల్, జూలై 10 ( నమస్తే హైదరాబాద్ ):** నాచారం మహంకాళి దేవాలయం అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన ఛైర్మెన్ ధర్మ కర్తలు బాధ్యతతో కృషి చేయాలని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి కోరారు గురువారం

ఉప్పల్ నియోజకవర్గ నాచారం మహంకాళి సహిత మహాకాళేశ్వర స్వామి దేవాలయం ఎండోమెంట్, ప్రభుత్వ సహకారంతో నూతన చైర్మన్ లను గురువారం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మందముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా దేవాలయ చైర్మన్ గా ఎన్నికైన వారు దేవాలయం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. దేవాలయం అభివృద్ధికి పాటు పడాల్సిన అవసరం పాలక కమిటీకి ఉన్నదని పేర్కొన్నారు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి పదం లో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు ఆలయాల అభివృద్ధికి సంక్షేమానికి ప్రభుత్వం ద్వారా నిధుల మంజూరుకు తాను తోడ్పడుతూ నాచారం ప్రజలు ఆకాంక్షించిన రీతిలో అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. రానున్న మహంకాళి బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని ప్రజల భక్తుల అభీష్టం మేరకు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని కమిటీకి సూచించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎంతో గొప్ప పార్టీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అద్భుతమైన పాలన రాష్ట్రంలో జరుగుతుందని పరమేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆలయ చైర్మన్ గా మెతుకు శ్రీనివాస్ రెడ్డి , ధర్మకర్తలు,నెమలికొండ సునీల్ రెడ్డి, టి హెచ్ బాలరాజు, ఈ కృష్ణ యాదవ్, టీ ఉమ,తేనీరు రాకేష్, నర్సింగరావు, శ్రీమంతు గౌడ్, ఈ.వో. వెంకన్న,నాచారం డివిజన్ అధ్యక్షుడు బండారి శ్రీకాంత్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ప్రకాష్ రెడ్డి,కోఆర్డినేటర్ చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి, మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, నూతల కంటి రాజు, మహేష్ యాదవ్, క్రాంతి కుమార్, లీల , భారతమ్మ, ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్
## – బట్టలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే, కార్పొరేటర్



**ఉప్పల్, జూలై 10 ( నమస్తే హైదరాబాద్):** గురు పౌర్ణమి సందర్భంగా నాచారం డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గౌడెల్లి రామకృష్ణ నివాసంలో ఏర్పాటుచేసిన గురు పౌర్ణమి ప్రత్యేక పూజలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ లు పాల్గొన్నారు.
అనంతరం ఏర్పాటు చేసిన బట్టల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వారు బట్టలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ లను గౌడెల్లి రామకృష్ణ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ నాయకులు, పుర ప్రముఖులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయాలలో గురుపూర్ణమి వేడుకలు

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి డివిజన్ లోని తారానగర్, రాజీవ్ గృహకల్ప, గచ్చిబౌలి డివిజన్ లోని నేతాజీనగర్ పలు కాలనీలలోని సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ వారి పిలుపు మేరకు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. తెల్లవారు జాము నుంచే సాయిబాబా దేవాలయానికి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఏది ఆశించకుండా గురువు తన శిష్యులకు విద్యను నేర్పిస్తారు. దాంతో శిష్యుడు తన సర్వస్వం గురువుకి అంకితం చేశాడు. ఇది గురు శిష్యుల సంబంధం, ఏ రకమైన పేగుబంధం లేని పరమాత్మ సంబంధమని పేర్కొన్నారు. గురువులను ప్రతి విద్యార్థి గౌరవించుకునేందుకు కృషి చేయాలని, అప్పుడే సంస్కారవంతమైన విద్య లభిస్తుందని వివరించారు. విద్యార్థులు గురువు బాటలో నడిస్తే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అందుకునేందుకు వీలుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, నారాయణ, లక్ష్మణ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, బసవయ్య, మనోజ్, శ్రీనివాస్, కుమార్, మహేందర్, షఫీ మహిళలు చంద్రకళ, లక్ష్మి, కుమారి, సుధారాణి, గంగ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# గురు పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యేను కలిసిన కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్



**ఉప్పల్, జూలై 10 ( నమస్తే హైదరాబాద్ ):** గురు పౌర్ణమి పురస్కరించుకొని ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ని గురువారం నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్ మర్యాదపూర్వకంగా వెళ్లి కలిసి గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. సాయిబాబా ఆశీస్సులతో అందరూ క్షేమంగా ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

# మీర్పేట్ హెచ్ బి కాలనీ లో గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలో పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, జులై 10( నమస్తే హైదరాబాద్ ):** గురుపౌర్ణమి సందర్భంగా గురువారం ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ ,వెంకటేశ్వరనగర్ కాలనీ సాయిబాబా దేవస్థానంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవాలయ కమిటీ ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు మరియు భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. పూజానంతరం పరమేశ్వర్ రెడ్డి సద్గురువుల ఆశీస్సులు తీసుకొని, అందరికీ గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అంజయ్య, శ్రీనివాస్ ,ఉదయ్ కిరణ్,సురేషగౌడ్.,సురేష్, జెమినీ, కృష్ణ, శ్రీను, ఆకాష్, సునీత, సుబ్బు, శ్రావణగౌడ్, భూపాల్ రెడ్డి, వేణు, కిషోర్, జానీ, ఇతర ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**ఘట్కేసర్ జూలై 10(నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో శుక్రవారం (11.07.25) ఘట్కేసర్ ఏ ఈ యశ్వంత్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 13.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, యమనంపేట, ఇస్మాయిల్ ఖాన్ గూడ. మధ్యాహ్నం 14.00 నుండి 17.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఎన్ ఎఫ్ సి నగర్. పోచారం మున్సిపల్ పరిధిలో శుక్రవారం(11.07.25) పోచారం ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 1300 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఆర్జికే బ్లాక్, ఆర్.ఎన్.ఆర్ హైట్స్, మయూరి డెవలపర్స్, సూర్య నగర్, సాయి నగర్, ఎమరల్డ్ హైట్స్. మధ్యాహ్నం 14.30 నుండి 1730 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, అన్నోజిగూడ, ఎస్ ఎల్ ఎన్ ఎస్ కాలనీ, ఎల్ఐజి, జై పూరి కాలనీ, సత్య నగర్ కాలనీ, సాయి నగర్ కాలనీ, ఇందిరా నగర్ ఓల్డ్ విలేజ్. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

# సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసి పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే గాంధీ

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీలకి చెందిన పలువురు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసి ద్వారా మంజూరైన రూ.6,00,000 ఆర్థిక సహాయానికి సంబంధించిన మంజూరు పత్రాలను,చెక్కులను గురువారం బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, పురెందర్ రెడ్డి, నాని, సర్వర్ తదితరులు పాల్గొన్నారు.



# మల్లాపూర్ లో కొత్త విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చెయ్యండి : నెమలి అనిల్ కుమార్

## -ఎలక్ట్రికల్ ఏ.ఈ. నాగరాజ్ కు వినతి పత్రం అందజేసిన అనిల్ కుమార్

**ఉప్పల్, జూలై 10 ( నమస్తే హైదరాబాద్ ):** మల్లాపూర్ డివిజన్ లోని చాల ప్రాంతాల్లో అకాల వర్షాల కారణంగా పాతబడ్డ స్థంబాలతో ప్రజలు చాల ఇబ్బంది పడుతున్నారని ప్రస్తుతం జరుగుతున్న బస్తి బాట కార్యక్రమాల్లో ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ తెలిపారు, మల్లాపూర్ విద్యుత్ శాఖ ఏఈ. నాగరాజ్ తో సమావేశమై అన్నపూర్ణ కాలనీ,పఠాన్ బస్తీల్లో కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చెయ్యాలని ఏ.ఈ. కి వినతి పత్రాన్ని అందజేశారు. పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి అవసర అవసరమైన చోట్ల నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తామని ఏ.ఈ. వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ సంయుక్త కార్యదర్శి వి.శ్రీనివాస్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కె.సురేష్ గౌడ్ పాల్గొన్నారు.



# సాయిబాబా దేవాలయంలో ఘనంగా గురు పౌర్ణమి ప్రత్యేక పూజలు

## ు హాజరైన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, జూలై 10( నమస్తే హైదరాబాద్ ):**ఉప్పల్ డివిజన్ పరిధిలోని సరస్వతి నగర్ లోని సాయి బాబా దేవాలయం లో గురు పూర్ణిమ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజా



కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ప్రత్యేక పూజలు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయిబాబా ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గురుపౌర్ణమి సందర్భంగా వంచనగిరి సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి



**వరంగల్ జులై 10 నమస్తే హైదరాబాద్** గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి వంచనగిరిలోని కోట గండి మైసమ్మ తల్లి మరియు కొండగిరి సాయినాధుని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి దర్శించుకున్నారు.



ఈ సందర్భంగా ఆలయాలలో ప్రత్యేక పూజలు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధిలో ముందుకెళ్లాలని కోరుకున్నట్టు తెలిపారు.

# మియాపూర్ సాయిబాబా ఆలయంలో జగదీశ్వర్ గౌడ్ ప్రత్యేక పూజలు

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** గురు పౌర్ణమి మహోత్సవం సందర్భంగా మియాపూర్ గ్రామంలో సాయిబాబా ఆలయానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వి.జగదీశ్వర్ గౌడ్ హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాచమల్ల ఓంప్రకాష్ గౌడ్ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాచమల్ల కృష్ణ గౌడ్, రాచమల్ల నాగేశ్వర్ గౌడ్, నల్లా సంజీవ్ రెడ్డి, బాలింగ్ యాదగిరి గౌడ్, రాగిర్ శంకర్ గౌడ్, రాగిర్ శ్రీకాంత్ , వీరమల్ల వీరేందర్ గౌడ్, వీరమల్ల ప్రశాంత్ గౌడ్, అశోక్ గౌడ్, కృష్ణ గౌడ్, రవి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాచమల్ల కరణ్ గౌడ్, రాచమల్ల సతీష్ గౌడ్, కూన సత్యం గౌడ్, బందరు గోపాల్ ముధిరాజ్, తాండ్ర వెంకటేష్ గౌడ్, తాండ్ర రాజు గౌడ్, తాండ్ర రాంచందర్ గౌడ్, తాండ్ర శ్రీనివాస్ గౌడ్, చేగూరి హనుమంత్ గౌడ్, చేగూరి కిషోర్ గౌడ్, చేగూరి సాయి గౌడ్, చేగూరి కిరణ్ గౌడ్, చేగూరి క్రాంతి గౌడ్, యెల్లంకి శ్రీనివాస్ గౌడ్, కందికొండ శ్రీనివాస గౌడ్, రామకృష్ణ గౌడ్, తాండ్ర సాయి గౌడ్, మన్నె సురేష్ ముధిరాజ్, తిరుపతి, మన్నె విజయ్ ముధిరాజ్, మన్నె నరేందర్ ముధిరాజ్,



మన్నె కుమార్ ముధిరాజ్, బండారు శ్రీనివాస్ ముధిరాజ్, బండారు చిరంజీవి ముధిరాజ్, బండారు అనిల్ ముధిరాజ్, బాబు గౌడ్, ప్రకాష్ గౌడ్, నాని గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ పునర్ వైభవం సాధించే విధంగా అడుగులు



**నమస్తే హైదరాబాద్,** తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు పిలుపునిచ్చారు. గురువారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లోని వారి నివాసంలో నల్లగొండ పార్లమెంటు హుజూర్ నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ మండవ వెంకటేశ్వర్లు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించే యువగళం సైకిల్ యాత్ర కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందిందని, తెలుగుదేశం ప్రభుత్వం తర్వాత వచ్చిన పాలకులు అధికారాన్ని అనుభవించి ధనిక ప్రజలు మార్పు కోరుకోవాలని మళ్లీ పేద వర్గాలకు స్వేచ్ఛ స్వతంత్రాలు,విద్య,వైద్యం ,ఆర్థిక , రాజకీయ రంగాలలో అభివృద్ధి సాధించాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు

# గురుపూర్ణిమ వేడుకల్లో ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** చందానగర్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ ఫేస్ 2 లో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా జరిగిన వేడుకల్లో సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానమార్గంలో ముందుకు నడిపించే జ్ఞాన దాతలైన గురువులకు నమస్సులతో గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని అన్నారు. సనాతన భారతీయ సంప్రదాయంలో గురువుకు విశేషమైన స్థానం ఉంది. ఏ తరహా విద్యను నేర్పే గురువైనా పూజనీయుడే! తల్లిదండ్రుల తర్వాత అంతటి సమున్నతమైన స్థితి గురువులది. ఆచరించి చూపి విద్యార్థులకు ఆలంబనగా నిలిచేది ఆచార్యుడు. శ్రద్ధాసక్తులతో, భక్తి విశ్వాసాలతో గురువు నుంచి జ్ఞానాన్ని అందుకునే విద్యార్థికి భవిష్యత్తు బంగారు మయమవుతుంది అని మనుస్మృతి ప్రస్తావించిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, సుప్రజ ప్రవీణ్, మిరియాల



రాఘవరావు, ఉరిటి వెంకట్రావు, శ్రీనివాస్ నాయక్, రాజయ్య , సందీప్ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి సర్టిఫికెట్లు దొరికిన వాళ్ళు ఫోన్ చేయగలరు

**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల గ్రామానికి చెందిన ఓర్సు హర్షిని గత నాలుగు రోజుల క్రితం హైదరాబాద్ నుండి బస్సులో దేవరుప్పులకు వస్తుండగా పదవ తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్లు పోవడం జరిగింది. ఇట్టి సర్టిఫికెట్లు దొరికిన వాళ్ళు సెల్ 9948938357 నెంబర్ కు ఫోన్ చేయగలరని ఆమె తండ్రి ఓర్సు ఐలయ్య విన్నవించుకున్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలి

## బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చిన పల్ల సుందర్ రాంరెడ్డి





**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు, దేవరుప్పుల మండలంలోని సీతారాంపురం ధర్మగడ తండా ఎంపిటిసి పరిధిలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని భారీ ఎత్తున గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చిన జిల్లా నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి, సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజలను మోసం చేసిందని. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలు ప్రజలకు చెప్పకుండా ఎన్నికలకు వెళ్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని తెలిపారు. అందుకు బిఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడి ఎంపీటీసీను గెలిపించుకుంటే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రతి నాయకులను కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో, బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బస్వ వెంకన్న, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంసింగ్, మండల అధికారి ప్రతినిధి సుడిగేలా హనుమంతు, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, గ్రామ పార్టీ అధ్యక్షుడు జనార్దన్, బాష్పాక కొండయ్య, పైండ్ల రవి, పంగ వెంకన్న, రుద్రోజు వీరాచారి, దూడల సంపత్, దూడల కొమరయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు,పాల్గొన్నారు ,

# మూసాపేట్ రోడ్ నెం.2 లో ఆకాశాన్ని అంటుతున్న అక్రమ కట్టడాలు.

## ఎల్.ఐ.జి 198 చూస్తే చాలు తెలుస్తుంది.



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి)** :మూసాపేట్ సర్కిల్లో ఎన్ని అక్రమ కట్టడాలు సీజ్ చేస్తున్నప్పటికి కట్టడాలు మాత్రం వాటి నిబంధనలు దాటి ఆకాశాన్ని అంటుతున్నాయి, ఇక్కడ హాస్టళ్ల వ్యాపారం జోరుగా జరుగుతుండడం తో అధికారులకు లంచాలు ఇచ్చి కేవలం 70 గజల్లో 2 ఫ్లోర్లు కట్టవలసిన బిల్డింగ్ క్రింద ఉచితంగా పర్మిషన్ ఇచ్చిన స్థలాన్ని కూడా వదలకుండా ఏకంగా 5 నుంచి 6ఫ్లోర్లు వేస్తున్నారనీ స్థానికులు ఆరోపిస్తున్నారు .హాస్టల్ల కోసం అక్రమంగా నిర్మిస్తూ రహదారి వెంట కూడా నడవకుండ చేస్తున్నారనీ ఈ మధ్యనే జి.ఎచ్.ఎం.సి గ్రేటర్ హైదరబాద్ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ అక్రమ కట్టడాలను ఖచ్చితంగా సీజ్ చేయాలని సర్క్యులర్ జారీ చేసినప్పటికీ కట్టడాలు మాత్రం ఏమాత్రం తగ్గలేదని చెప్పొచ్చు. ఇందులో అధికారుల అక్రమ సంపాదనే ప్రధాన ధ్యేయంగా కనిపిస్తుంది. ఈ మధ్య మూసాపేట్ సర్కిల్లో అనేక డివిజన్లలో కట్టడాలు సీజ్ చేసినట్లు గానే రోడ్ 2 లోన్ ఎల్.ఐ.జి.198 సీజ్ చేయాలని స్థానికులు కోరుతున్నారు .

# తిరుమలగిరిలో ఈనెల 14న నిర్వహించే రేషన్ కార్డుల పంపిణీ బహిరంగ సభను విజయవంతం చేయండి

## నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య

**నాగారం నమస్తే హైదరాబాద్: (జూలై 10)** రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా తిరుమలగిరిలో ఈనెల 14 తారీఖున నిర్వహించబోయే రేషన్ కార్డుల పంపిణీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా పాలనలో భాగంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ,రైతు భరోసా, పేదలకు ఆహార భద్రత పెద్దపీట వేస్తూ సన్నబియ్యం పంపిణీ, ఇల్లు లేని నిరుపేదలకు పక్కాఇల్లు నిర్మించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తూ బడుగు బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుంది అని అన్నారు.అందులో భాగంగా దశాబ్ది కాలం పాటు కుంటుపడిన ఆహార భద్రత కార్డుల జారీ ప్రక్రియను ప్రజా ప్రభుత్వం వచ్చిన అనతి కాలంలోనే పున:పరిశిలించి, అర్హులైన లబ్ధిదారులందరికీ నూతన రేషన్ కార్డుల మంజూరు చేయాలనే సంకల్పంతో తుంగతుర్తి నియోజక వర్గ శాసన సభ్యులు మందుల సామేలు సమన్వయ వేదిక ద్వారా ఈ నెల 14 న రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని తిరుమలగిరి మండలం తహసిల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించే భారీ బహిరంగ సభలో ప్రజా పాలనకు మార్గదర్శకులు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.కనుక ఈ భారీ బహిరంగ సభకు మన నాగారం మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యువజన సంఘాల నాయకులు విద్యార్థి సంఘాల నాయకులు మహిళా సంఘాల నాయకులు,



కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ సైనికులు, కార్యకర్తలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పంది శ్రీను, సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకటభిక్షం,పసుపులేటి వెంకటరెడ్డి,కన్నెబోయిన రామ్మూర్తి, భయం వెంకన్న, టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొలిపాక సాయికుమార్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సైదులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మంగధుడ్ల దశరథ, అంబటి శ్రీనివాస్, బండ గొర్ల కుమారస్వామి, కొణిరెడ్డీ మోహన్ రెడ్డి,గండమల్ల లక్ష్మయ్య, రామ్ రెడ్డి,మండల నాయకులు గుంటకండ్ల ముకుంద రెడ్డి, సన్నాయిల రామ్మూర్తి, చిప్పలపల్లి ఉపేందర్ అనంతల వెంకటయ్య, బొజ్జ బిక్షం, దున్నపోతుల చంద్రశేఖర్, పరశురాములు, శ్రీకాంత్, శ్రీను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ అంధత్వ నిర్మూలనే లక్ష్యంగా సాగుతున్న..

## సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిభిరం సేవలు.



**నమస్తే హైదరాబాద్ :**
ఆరు 6 రోజులుగా నిర్విరామ సేవలు,బి
రేపటితో ముగియనున్న కంటి పరీక్షల నిర్వహణ.
ఆదివారం వరకు కొనసాగనున్న కంటి శుక్లాల ఆపరేషన్లు.మూడు రోజుగా విజయవంతంగా 79 మంది కంటి శుక్లాల పేషెంట్లకు సర్జరీలు పూర్తి.ఆరవ రోజు1100 మందికి పైగా కంటి శిబిరాన్ని సందర్శించగా. 700 కి పైగా కంటి పరీక్షల నిర్వహణ.450 కి పైగా ఉచిత కంటి అద్దాల పంపిణి.
కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని సి కె ఆర్ ఫంక్షన్ హాల్లో.
ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర నేత్రాలయ వారిచే
ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి
ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేషంగా తరలివచ్చిన కల్వకుర్తి మరియు పరిసర ప్రాంతాల ప్రజలు..
ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ...
నియోజకవర్గ వ్యాప్తంగా సంపూర్ణంగా అంధత్వ నిర్మూలనకై కృషిచేస్తున్నామని,నియోజకవర్గంలోని ప్రతి మండల కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని,ప్రస్తుతం కల్వకుర్తి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ ఉచిత శిభిరం సేవలు పెద్ద ఎత్తున పేద ప్రజలకు చేరువైతున్నాయని,ఇప్పటివరకు ఆరు రోజులుగా 5000మందికి పైగా శిబిరాన్ని సందర్శించగా,వారిలో 2600 మందికి పైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించామని,వాటిలో 170 మంది పేషెంట్లను కంటి శుక్లాల సర్జరీకి ఎంపిక చేశామని,వీరిలో 79 మంది పేషెంట్లకు విజయవంతంగా సర్జరీలు పూర్తి చేశామని, ఆరు రోజులుగా 2000 కి పైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశామని తెలియజేస్తూ,రేపటితో ముగియనున్న కంటి పరీక్షల సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో. ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు,గణేష్, రఘు,యాదయ్య,శ్రీపతి,శేఖర్,శ్రీను, నాగిళ్ల శివ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి

## మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ ):**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలంలోని చిన్నమడూరు గ్రామంలోని జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ ఎత్తున గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని కొనియాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీని గెలిపించుకుంటే ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రతి కార్యకర్తకు నాయకులకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు, కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా కష్టపడ్డ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే నాయకురాలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అని అన్నారు, పేదల కోసం పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కార్యకర్తలకు సూచించారు, ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, గ్రామ ప్రజలు భారీ ఎత్తున, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు.. విప్లవాత్మక నిర్ణయం: టీపీసీసీ మహేష్ గౌడ్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మకంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికల వైపు అడుగుపెట్టడం ఒక విప్లవాత్మక నిర్ణయం అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ రోజు జరిగిన క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు అవసరమైన ఆర్డినెన్స్ తీసుకురావాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు. 2018 చట్టాన్ని సవరించి బీసీలకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం చేసిన ప్రకటనను ఆయన "సామాజిక విప్లవానికి నాంది"గా అభివర్ణించారు.ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో చేసిన "జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలి" అన్న డిమాండ్‌ను దేశంలో తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని అమలు పర్చేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అలాగే మంత్రివర్గ వర్గ సభ్యులందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. తెలంగాణ సమాజం, ముఖ్యంగా బీసీ సామాజిక వర్గం, సామజిక న్యాయం కోసం పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## గురు పౌర్ణమి సందర్భంగా గురువులకు సన్మానం



**నమస్తే హైదరాబాద్ :** నేడు గురు పౌర్ణమి సందర్భంగా సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం జాన్ పాడు గ్రామ రామాలయం లో అయ్యప్ప గురుస్వామి అయినటువంటి కొత్తూరి వెంకటేశ్వర్లు,బానోతు కృష్ణ, పేరూరు సైదులు, భజన మండలి గురు షేక్ ముస్తఫా లకు శాలువాతో సన్మానించి గురుపూజోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని పాలకీడు మండల పార్టీ అధ్యక్షులు పాల్గొని గురు పౌర్ణమి నాడు గురువులను అన్ని వర్గాల కళాకారుల యొక్క గురువులను ఉపాధ్యాయులను గౌరవించినప్పుడే మనమందరం ఒక కలిసిమెలిసి నవ సమాజాన్ని నిర్మాణం చేయు విధంగా ఈ గురు పౌర్ణమి నాడు ఈ కార్యక్రమం చేయడం అని అన్నారు ఈ కార్యక్రమంలో పుట్టల శ్రీనివాస్ ఒక్కంతుల వెంకటేశ్వర్లు తాయా సైదులు తదితరులు పాల్గొన్నారు

## కుటుంబ భరోసా పథకం ఫోటోగ్రాఫర్ లకు ఆపనాస్తం

**నమస్తే హైదరాబాద్ :** ప్రతి ఫోటోగ్రాఫర్ కుటుంబ భరోసా పథకంలో చేరి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి జిల్లా అధ్యక్షులు కూకుంట్ల లాలు గారు అన్నారు.
సూర్యాపేట జిల్లా
కోదాడ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఫోటోగ్రాఫర్ లు ఒక యూనిటీగా ఏర్పడి, ఎవరైనా మరణించిన గాని లేదా ప్రమాదంలో గాయాలైన వారికి సహాయం అందించాలనే ఉద్దేశంతో కుటుంబ భరోసా అనే ఒక బృహత్రా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 138 మందికి ఆర్థిక సాయం అందించడం జరిగింది.
ప్రమాదానికి గురై గాయాలైన ఎంతోమందికి ఆర్థిక భరోసా కల్పించడం జరిగింది. అందులో భాగంగానే ఈరోజు పది రూపాయల కుటుంబ భరోసా సభ్యులుగా ఉండి ప్రమాదానికి గురై గాయాలైన కోదాడ మండల ఫోటోగ్రాఫర్ లు శ్యామల సైదులు, పులి సైదులు, రాజేష్ లకు, కుటుంబ భరోసా ద్వారా ఆర్థిక సహాయం జిల్లా అధ్యక్షులు కూకుంట్ల లాలు ఆధ్వర్యంలో చెక్కులు అందజేయడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వం
ఫోటోగ్రాఫర్లను అన్ని విధాలుగా ఆదుకోవాలి. ఫోటోగ్రాఫర్లకు సంబంధించిన ఫోటో కెమెరాలు వీడియో కెమెరాలు సబ్సిడీ రూపంలో అందించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు బొమ్మల వెంకన్న, కుటుంబ భరోసా ఇంచార్జ్ గొట్టం రవి, కోదాడ మండల అధ్యక్షులు పిల్లుట్ల వెంకన్న, ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి చేపూరి లక్ష్మణ్ బాబు స్టూడియో సురేష్, హుజూర్ నగర్ మండల అధ్యక్షులు హరి వర్మ స్టూడియో వీరబాబు, హమద్, నాగరాజు, సైదాచారి, విష్ణు, నరసింహారావు, వీరన్న, సైదా, రమేష్ , నాగరాజు, నరేష్, ఫోటోగ్రాఫర్లు పాల్గొనడం జరిగింది.



## నేర రహిత సమాజ స్థాపనే లక్ష్యం

నేరరహిత సమాజ స్థాపనే లక్ష్యమని, ఇందుకు ప్రజలందరూ సహకరించాలని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ పేర్కొన్నారు. గురువారం మందమర్రి పట్టణంలోని జాతీయ రహదారిపై డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం కాలినడకన చెంచు కాలనీ, విద్యానగర్ కాలనీల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణకు సంబంధించి ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లకు ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. గంజాయి, ఇతర మత్తుపదార్థాలు విక్రయించే వారిపై నిఘా ఉంటుందన్నారు. అక్రమంగా మత్తు పదార్థాలు, గంజాయి తరలించినా, విక్రయించినా, సేవించినా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కళాశాలలు, పాఠశాలల్లో మత్తు పదార్థాల నివారణపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ఆటో డ్రైవర్లు, ద్విచక్రవాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలన్నారు. వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలను కలిగి ఉండాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. అనంతరం పాత బస్టాండ్ నాకా బందీ కార్యక్రమం నిర్వహించి నంబరు ప్లేట్లు లేని, సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఐలు రాజశేఖర్, ప్రవీణ్, ఆంజనేయులు, అదనపు ఎస్ఐ శ్రీనివాస్, పోలీసులు పాల్గొన్నారు.



## ఇంటింటికి ప్రభుత్వ పథకాల కరపత్రాల పంపిణీ..ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**నమస్తే హైదరాబాద్ :** అభివృద్ధి సంక్షేమ లక్ష్యంగా కూటమి పాలన సాగుతుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని పాలూరు దొండపాడు గ్రామపంచాయతీ పరిధిలో సుపరిపాలన తొలి ఏడాది కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో రాష్ట్రంలో నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను స్థానిక ప్రజలకు వివరించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేరుస్తూ తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి ఇంట్లో చదువుకునే బిడ్డకు 13 వేల రూపాయలు జమ చేశామని, ప్రతి మహిళకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ చేశామని ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు కృషి చేస్తున్నట్లు తెలియజేశారు.
ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయనకుపార్టీ నాయకులు ఘన స్వాగతం పలికి గజమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కందుకూరు మండల టీడీపీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, సూరె వినోద్ కుమార్ రెడ్డి, కంద్రా మాల్యాద్రి, తల్లపనేని రవీంద్ర, బుస్సారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, ఆళ్ల హరికృష్ణ రెడ్డి, రామాల శ్రీనివాసులురెడ్డి,



ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమావేశం.



### మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ లో కారంపూడి మండల ఎంపీపీ, గాడిపర్తి రమాదేవి పూర్ణయ్య సర్పంచ్ సరస్వతి బాయ్ బాలునాయక్

**నమస్తే హైదరాబాద్ :** మాచర్ల నియోజకవర్గంలో ని కారంపూడి మండల కేంద్రంలో బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ సమావేశంలో మండల ఎంపీపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ గాడిపర్తి రమాదేవి పూర్ణయ్య మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమన్నారు. విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి, వారిని సరైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని నొక్కి చెప్పారు. సర్పంచ్ సరస్వతి బాయ్ బాలు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ శివ శేషారెడ్డి మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకొని మంచి విద్యను వారికి అందిస్తామని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన హామీ ఇచ్చారు. ఈనాటి బాలలే రేపటి పౌరులు గా తీర్చిదిద్దే ఈ బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు మంచి ప్రతిభను గుర్తించి మంచి చదువుల లకు పునాది వేస్తామని ఈ సందర్భంగా ఆయన తల్లిదండ్రులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అధికారులు, విద్యా కమిటీ చైర్మన్ బాణావతి బాలు నాయక్ మరియు ఉపాధ్యాయ,ఉపాధ్యాయురాలు విద్యార్థిని తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తాం

### కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి

**నమస్తే హైదరాబాద్ :**, ,బోగోలు మండలం లోని, కొండ బిట్రగుంట అభివృద్ధికి కృషి చేస్తానని గౌరవరం నుంచి పాత బిట్రగుంట రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని శిరిడి సాయిబాబా ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి చెప్పారు. గురువారం గురు పౌర్ణమి సందర్భంగా బోగోలు మండలం కొండ బిట్రగుంటలో ద్వారకా నగర్ శ్రీ షిరిడి సాయిబాబా ఆలయానికి రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు తో కలిసి వెళ్లారు.ఈ సందర్భంగా శిరిడి సాయినాధుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కావలి బిజెపి పట్టణ అధ్యక్షుడు కుట్టు పోయిన బ్రహ్మానందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎద్దుల పందాల పోటీ ని ప్రారంభించారు.. అనంతరం వారు మాట్లాడుతూ పాత బిట్టగుంటలో శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక ఉత్సవాలు చేస్తున్న బిజెపి నేత బ్రహ్మానందానికి అభినందనలు తెలిపారు.. పాత బిట్రగుంట గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి గౌరవరం నుంచి పాత బిట్రగుంటకు రోడ్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతేకాకుండా శిరిడి సాయిబాబా ఆలయానికి ఏ మౌలిక వసతులు కావలసిన అభివృద్ధి



చేసేందుకు మేము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో శేష సాయి మందిర వ్యవస్థాపకులు కుట్టుబోయిన బ్రహ్మానందం, బోగోలు మండలం టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, టిడిపి నాయకులు రావి విజయ్,గుడి కమిటీ సభ్యులు, భక్తులు భారీగా పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించాలి.. హెచ్ఎం లెనీనా






**నమస్తే హైదరాబాద్ :** పట్టణము లోని సింహాద్రి నగర్ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ అత్యంత వైభవంగా గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి హెచ్ఎ%శీ% లెనీ నా అధ్యక్షత వహించారు.తల్లిదండ్రులు హాజరయ్యారు.ఈ సమావేశంలో తరగతి ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థుల హొలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్సను అందజేశారు. అనంతరం, తల్లిదండ్రులు మధ్య మ్యూజికల్ చైర్స్, టగ్ ఆఫ్ వార్ వంటి సరదా పోటీలు నిర్వహించారు. వేదికపై జరిగిన సభలో ప్రధానోపాధ్యాయులు పాఠశాల పురోగతిని వివరిస్తూ, అతిథులు, పూర్వ విద్యార్థులు, దాతలను సత్కరించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.ఈ మెగా పిటీ ఏం విజయవంతంగా ముగియడం ద్వారా తల్లిదండ్రులకు, పాఠశాల యాజమాన్యానికి మధ్య సత్సంబంధాలు మరింత బలపడ్డాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్, సభ్యులు, ఉపాధ్యాయినిగాయత్రి,, రమేషు ఉన్న%శీ% కొండలరావు, శ్రీరామ్మూర్తి, పాండురంగారావు దక్షయాన్ని, మీనాక్షి, వెంకట్రావు దామా రాంబాబు సురేషు కొరము శ్రీనివాసులు మచ్చాప్రసాదు, అంగన్వాడీ కార్యకర్త అరుణ ఆయా మునీ, తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజులుగా ఆకలితో అలమటించి చిన్నారి మృతి? సీఎం చంద్రబాబు ఆరా..

ప్రకాశం జిల్లా కంభం మండలం లింగోజిపల్లి గ్రామంలో రెండు రోజులుగా కనిపించకుండా పోయిన రెండున్నరేళ్ల చిన్నారి లక్షిత్ చివరకు మృతదేహంగా కనిపించడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ విషాదకర ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా ఎస్పీతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలా జరిగింది? రెండు రోజుల క్రితం చిన్నారి లక్షిత్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం నుంచి బయటకు వెళ్లిన తర్వాత కనిపించలేదు. అంగన్వాడీ సెంటర్ నుంచి బయలుదేరిన లక్షిత్ తిరిగి ఇంటికి రాలేదు. అప్పటినుంచి ఆందోళనలో ఉన్న కుటుంబం, గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించడంతో డీఎస్పీ నేతృత్వంలో ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి.ఆచూకీ కోసం ప్రత్యేక బలగాలు లక్షిత్ ఆచూకీ కోసం డాగ్ స్క్వాడ్ సాయంతో ట్రాకింగ్, డ్రోన్ల ద్వారా గాలింపు చేపట్టిన పోలీసులు, అడవిలో ప్రయాణించి ఆహార, నీటి లేమితో మృతి చెందినట్టు ప్రాథమికంగా అంచనా వేసినట్లు ఎస్పీ సీఎం చంద్రబాబుకు వివరించారు. ఈ సంఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధిత కుటుంబానికి అండగా ఉండాలని జిల్లా యంత్రాంగానికి సూచించారు. అంగన్‌వాడీ సిబ్బంది నిర్లక్ష్యం ఉంటే ప్రత్యేక దర్యాప్తు జరిపి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# జూలై 17న కారంచేడు నర మేధ స్మారక సభలు నిర్వహించండి

## 40 ఏళ్ల దళిత ఉద్యమాన్ని స్మరించుకుందాం రండి
## దళిత నేత నీలం నాగేంద్ర విజ్ఞప్తి




**నమస్తే హైదరాబాద్ :** జూలై 17న భారతదేశ దళితుల ఆత్మగౌరవ ప్రతిఘటన పోరాట పొలికేక కారంచేడు స్మారక సభలు నిర్వహించాలని దళిత బహుజనలకు దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నాగేంద్రరావు విజ్ఞప్తి చేశారు. బుధవారం చీరాల దళిత మహాసభ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నీలం నాగేంద్ర మాట్లాడుతూ 1985 జూలై 17వ తేదీన కారంచేడు మాదిగలపై అగ్రకుల భూస్వామ్యలు జరిపిన మారణకాండ జూలై 17వ తేదీతో 40ఏళ్లు అన్నారు. భారతదేశంలో కారంచేడు లాంటి ఘటనలు బీహార్, తమిళనాడు ఇతర రాష్ట్రాలలో చాలా జరిగిన ఆ ఘటనలు ఉద్యమ రూపంగా మారలేదు అన్నారు. అనాటి తెలుగుదేశం ప్రభుత్వ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు వియ్యంకుడైన దగ్గుబాటి చెంచు రామయ్య స్వగ్రామంలో జరిగిన మాదిగల ఊచకోత సంచలనం రేపింది అన్నారు. అప్పటివరకు హేతువాద ఉద్యమ నాయకుడిగా ఉన్న కత్తి పద్మారావు,పౌర హక్కుల ఉద్యమ నాయకుడిగా ఉన్న బొజ్జతారకం కారంచేడు మాదిగల మరణకాండపై స్పందించి దళిత ఉద్యమాన్ని నడిపించి నాయకత్వం వహించారు అన్నారు. చీరాలలోని 18 మాలపేటలు పూటకో పేట నినాదంతో కారంచేడు బాధిత మాదిగలను చేర్చుకొని అన్నం పెట్టి ఆశ్రయం కల్పించారు అన్నారు. కారంచేడు మరణకాండ నుండి దళిత ఉద్యమం అంబేద్కర్ అజెండాగా దళితుల ఆత్మగౌరవ ప్రతిఘటన పోరాటాలకు దిక్సూచి గా మారింది అన్నారు. ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం దళిత నాయకులను నాసా కింద అరెస్టు చేసి నిర్బందించిందన్నారు. కారంచేడు నరమేధంపై ప్రజా గాయకుడు గద్దర్. "దళిత పులులమ్మ" అంటూ రచించి ఆలపించిన పాట దళిత జాతి చైతన్య గీతం అయింది అన్నారు. కారంచేడు నరమేధాన్ని కళ్ళకు కట్టినట్లు దళిత పులిలమ్మ పాటను గజ్జె కట్టి ఆడి పాడి జనంలోకి తీసుకువెళ్లాడు అన్నారు. భారతదేశంలో వర్గమే తప్ప కులం లేదన్న కమ్యూనిస్టులు మరియు నక్సలైట్లు కూడా కారంచేడు దళితుల ఉద్యమం కళ్ళు తెరిపించింది అన్నారు. దళిత ఉద్యమంతో కనువిప్పు కలిగిన ఆనాటి పీపుల్స్ వారు కూడా దళితుల పక్షాన తాము ఉన్నాము అంటూ 1987 ఏప్రిల్ 4న దగ్గుబాటి చెంచురామయ్యను కారంచేడు లోని ఆయన ఇంట్లోనే కాల్చి చంపారు అన్నారు. న్యాయ విచారణ జరపకుండా కోర్టులను కూడా మారుస్తూ ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం కారంచేడు బాధితులకు ఉద్యమానికి చుక్కలు చూపించింది అన్నారు. కారంచేడు బాధితుల పోరాట తరపున కన్వీనర్ తేళ్ల జడ్సన్ మరియు దుడ్డు భాస్కరరావు మరికొందరు ప్రలోభాలకు లొంగకుండా పార్టీల వలలో పడకుండా నిజాయితీగా నిలిచి కారంచేడు ఉద్యమంలో బాధితులతో సాక్షాలు చెప్పించి కారంచేడు అంతక ముఠాలకు శిక్షలు వేయించారు అన్నారు. అగ్రకులాల పార్టీల జెండాలు మోసే దళితులు కారంచేడు ఉద్యమం తర్వాత రాజకీయ పార్టీల "అజెండాగా మారారు అన్నారు."కులం పేరు చెప్పుకోవడానికి సిగ్గుపడి హరిజనులు గిరిజనులు అని చెప్పుకునే వాళ్ళు దళితులమంటూ ఆత్మగౌరవంతో జీవించారన్నారు. కారంచేడు దళిత ఉద్యమం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అన్ని పార్టీల అజెండాగా మార్చింది అన్నారు. అంబేద్కర్ విమర్శించిన
బూర్జువా పార్టీలు కూడా అంబేద్కర్ రాజనీతిని రాజ్యాంగాన్ని ఒప్పుకోక తప్పలేదు అన్నారు. కమ్యూనిస్టు పార్టీలు కుల వివక్ష నక్సలైట్ పార్టీలు కుల నిర్మూలన చిరాకురకు బిజెపి కూడా దళిత మోర్చా లాంటి శాఖలను ఏర్పాటు చేయడానికి కారంచేడు దళిత ఉద్యమం కీలకం అన్నారు.కారంచేడు మారణకాండ కు పీపుల్స్ వార్ పక్షాన దగ్గుబాటి చెంచురామయ్యను కాల్చి చంపిన బృందానికి నాయకత్వం వహించిన కారుమంచి ప్రసాద్ సమాధిని కారంచేడు విజయనగర్ కాలనీ బాధితులు గౌరవ సూచికంగా మరణించిన దళితుల శవాలను సమాధి చేసిన రూధిర క్షేత్రంలోనే కారుమంచి ప్రసాద్ సమాధిని కూడా నిర్మించి తమ విశ్వాసాన్ని చాటుకున్నారు అన్నారు. దేశంలో దళితుల జీవన స్థితిగతులను మార్చివేసి ఆత్మగౌరవ ప్రతిఘటన పోరాటాల ప్రతిరూపం అయిన కారంచేడు దళిత ఉద్యమం సందర్భంగా గ్రామ గ్రామాన స్మారక సభలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈనెల 17న విజయనగరకాలనీలో జరిపే కారంచేడు 40 ఏళ్ల కార్యక్రమాలను జయప్రదం చేయాలని దళిత బహుజన నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మాచవరపు జూలియన్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, కాకుమాను రవికుమార్, గోగులమూడి రంజిత్, ఎర్రమల శీను మరియు గోశాల అశోక్,గొర్రెముచ్చు ఏలీయా తదితరులు పాల్గొన్నారు.

## వేటపాలెం గర్ల్స్ హై స్కూల్, పోలీస్ స్టేషన్, పార్క్ స్థలదాత కు ఘన సత్కారం



**నమస్తే హైదరాబాద్ :** వేటపాలెం గ్రామ అభివృద్ధికి తమ వంతు సేవగా ప్రభుత్వ బాలికల హైస్కూల్, పోలీస్ స్టేషన్, మరియు పార్క్ కోసం విలువైన స్థలాన్ని విరాళంగా ఇచ్చిన పరణం అంజనీ కుమార్ ని ఎం ఈ ఓ, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బంది వారు కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సత్కారం చేసి, కృతజ్ఞతలు తెలియజేశారు. స్థల దానం ద్వారా గ్రామ విద్యా అభివృద్ధికి మరియు పోలీస్ సేవలకు శ్రీకారం చుట్టిన ఆయన సేవలు ఆదర్శప్రాయమని అధికారులు ప్రశంసించారు.

## అన్నా క్యాంటీన్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే భాష్యం





**నమస్తే హైదరాబాద్ :** అమరావతిలోని మద్దూరు రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అన్నా క్యాంటీన్ కు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్
ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మంచినేని రాజా, మాజీ అధ్యక్షులు మల్లాది విష్ణు, ఎంపీపీ మేకల హనుమంతురావు యాదవ్, వలియేటి ధర్మారావు, మాజీ జడ్పిటిసి జానీ, విన్నకోట సాంబశివరావు, వట్టికూటి నరేష్, ఎడ్లూరి నరసింహారావు, సర్దార్, ఆల వీరబాబు మండల అధికారులు, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్లేట్లు,గ్లాసులు ఉచితంగా అందించిన అర్తి మల్ల రమేష్ :

**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా జరిగిన ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో పెదకూరపాడు తెదేపామాజీ మండలపార్టీ అధ్యక్షులు, జిల్లా పార్టీ కార్యదర్శి అర్తిమల్ల రమేష్ గురువారం పెదకూరపాడు గ్రామంలోని హరిజనవాడలో ఉన్న ప్రాథమిక స్కూల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా తన ధర్మపత్ని పెదకూరపాడు మాజీ గ్రామ సర్పంచ్ అర్తిమల్ల నళిని జ్ఞాపకార్థం విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి అవసరమైన ప్లేట్లు, గ్లాసులు కొత్తవి తన సొంత ఖర్చులతో అందించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి తాడిశెట్టి సత్యనారాయణ మండలపార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, గల్లా బాబురావు, ముంతాజ్, ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు అరమల్లరమేష్ ను ఘనంగా సన్మానించారు



## వేటపాలెం జడ్పీ హైస్కూల్లో మెగా పేరెంట్స్ కార్యక్రమం






**నమస్తే హైదరాబాద్ :** వేటపాలెం మండలం జడ్పీ హైస్కూల్లో మెగా పేరెంట్స్ కార్యక్రమం గురువారం కన్నుల పండుగగా జరిగింది.. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజినీ, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో గురువారం విజయవంతంగా నిర్వహించబడింది. తల్లిదండ్రులను, దాతలను, పూర్వ విద్యార్థులను, గ్రామస్తులను, అతిథులను విద్యార్థులు పూల వాన కురిపిస్తూ ఆహ్వానించడం జరిగింది. ఆయా తరగతి ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రగతి గురించి తల్లిదండ్రులతో చర్చించడం జరిగింది. విద్యార్థులు తమ తల్లులకు పూలతో పాదాభివందనం చేసి, వారి ఆశీర్వాదాలు పొందారు. 117 సంవత్సరాల చరిత గల వేటపాలెం జడ్పీ గర్ల్స్ హైస్కూల్ ప్రగతి గురించి ఉపాధ్యాయులు సోమశేఖర్ తెలియజేశారు. ప్రస్తుత, పూర్వ విద్యార్థులు తమ పాఠశాల అందించిన సేవలను కొనియాడారు.పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపుతామని, ఇంటి వద్ద పిల్లల కోసం కొంత సమయం కేటాయిస్తామని, మంచి అలవాట్లు పెంపొందించుకుంటూ, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలియజేస్తామని, పిల్లల, పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామని తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎంఈఓ జె వి సుబ్బయ్య మాట్లాడుతూ పిల్లలు సెల్ ఫోన్లకు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని చెప్పారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. పిల్లలు, తల్లిదండ్రులు కలిసి మొక్కలను నాటడం జరిగింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, దాతలు, అతిథులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి సహపంక్తి భోజనం చేశారు. వందన సమర్పణ తో కార్యక్రమం ముగిసింది.

## టీచర్స్ పేరెంట్స్ మీట్లో పాల్గొన్న కంచేటి

**నమస్తే హైదరాబాద్ :** క్రోసూరు మండలం పీసపాడు గ్రామంలో ఉపాధ్యాయుల విద్యార్థుల తల్లిదండ్రులకు నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు నియోజకవర్గ నియోజకవర్గ తెదేపా సీనియర్ నాయకులు కంచేటి సాయి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతి గదిలో గురువులు ఇంటి వద్ద తల్లిదండ్రులు విద్యార్థులను సక్రమమైన దారిలో నడిపించాలని చెప్పారు ఒక విద్యార్థి ఉన్నత స్థితికి చేరాలంటే గురువు పాత్ర కీలకమైందని తెలిపారు తల్లిదండ్రుల మధ్య గురువుల మధ్య విద్యార్థుల గురించిన అవగాహన మంచిదని అన్నారు గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన విద్య వ్యవస్థను కూటమి ప్రభుత్వం దారిలో పెట్టిందని చెప్పారు రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో కోసూరు మండల నాయకులు మన్నెం శ్రీనివాసరావు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు




## టీచర్స్, పేరెంట్స్ మీట్లో పాల్గొన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

**నమస్తే హైదరాబాద్ :** అమరావతి లోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులు,తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పిల్లలతో సరదాగా వ్యవహరించి మురిసిపోయారు సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరితేనే మన ప్రాంతం మరింతగా అభివృద్ధి చెందుతుందని చెప్పారుకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి లోకేష్ గారు పాఠశాల విద్య పై ప్రత్యేక దృష్టి పెట్టారన్న ఎమ్మెల్యే.పాఠశాలలను అభివృద్ధి చేయడంతో పాటు కార్పొరేట్ పాఠశాలల కంటే ధీటైన విద్యను అందించేందుకు అనేక నూతన సంస్కరణలను అమలు చేస్తున్నారన్నారు.నియోజకవర్గంలోని పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించడంతో పాటు ఖాళీలను భర్తీ చేసి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా కృషి చేస్తున్నామన్న ఎమ్మెల్యే. రానున్న రోజుల్లో ప్రణాళికా బద్ధంగా పాఠశాల విద్య అభివృద్ధికి కృషి చేస్తామన్న ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో అధికారులు అమరావతి మండల మీసాల తాసిల్దార్ డానియల్, మండల అభివృద్ధి అధికారి టీ. పార్వతి, మండల విద్యాధికారి ఏ కుల ప్రసాదరావు, అమరావతి మండల తెదేపా అధ్యక్షులు మంచినేని రాజా, మాజీ అధ్యక్షులు మల్లాది విష్ణు, ఎంపీపీ మేకల హనుమంతరావు యాదవ్, పోలిశెట్టి సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి జానీ, సొసైటీ చైర్మన్ భాష్యం జగదీష్, నెట్టెం హరిబాబు, చిలుకూరి వెంగళరావు, కన్యధార వసంతరావు, శోరియ ,నాగోతు నాగార్జున ,విన్నకోట సాంబశివరావు, మంగిశెట్టి శ్రీనివాసరావు, ఒట్టికూటి నరేష్, ఆలవీరబాబు, ఇంకా ఈవిధ హెూదాల్లో ఉన్న మండల గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# సినిమా



# బెట్టింగ్ యాప్‌ల వ్యవహారంలో రంగంలోకి ఈడీ

ఇల్లీగల్ బెట్టింగ్ యాప్‌ల బండారం బట్టబయలు కాబోతోంది. బెట్టింగ్ యాప్ వ్యవహారంలో రంగంలోకి దిగింది ఈడీ. హైదరాబాద్, సైబరాబాద్‌లో నమోదైన కేసుల ఆధారంగా %జుజ×=% నమోదు చేశారు ఈడీ అధికారులు. మంచులక్ష్మి, రానా, శ్రీముఖి, నిధి అగర్వాల్, ప్రకాష్‌రాజ్, అనన్య నాగళ్ల సహా మొత్తం 29 మందిపై కేసు నమోదు చేసింది ఈడీ. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ వ్యవహారంలో %ూమీూా% కింద కేసు నమోదు చేసిన ఈడీ.. ప్రముఖుల స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేయనుంది. వీరంతా %ూమీూా% నిబంధనలు ఉల్లగించి బెట్టింగ్ యాప్ ప్రమోట్ చేసినట్టు ఈడీ అభియోగాలు మోపింది.

నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన వ్యవహారంలో యాంకర్లు, టీవీ నటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల నుంచి సినీ ప్రముఖుల వరకూ అందరిపై ఇప్పటికే తెలంగాణ పోలీసులు కేసులు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్స్ కేసులో పలువురిని హైదరాబాద్ పోలీసులు విచారించారు. దీనిపై సిట్‌ను కూడా ఏర్పాటు చేసింది తెలంగాణ ప్రభుత్వం. లెటెస్ట్‌గా ఈ వ్యవహారంలోకి ఈడీ ఎంటర్ అవడం ఆసక్తి రేపుతోంది. హైదరాబాద్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈ కేసులో ఈడీ దర్యాప్తు చేయనుంది.

యువతను ఆకట్టుకునేందుకు బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులు..యూట్యూబర్లు, టాలీవుడ్, బాలీవుడ్ నటులతో ప్రమోషన్ ?చేయిస్తున్నారు. దీని కోసం వారికి లక్షల్లో, కోట్లల్లో చెల్లిస్తున్నారు. అయితే యాప్ ప్రమోషన్‌కు సంబంధించిన మొత్తాన్ని ఐటీ రిటర్న్‌లలో లెక్కలు చూపించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో మనీ లాండరింగ్ కింద ఈడీ కేసు నమోదు చేసింది. మరోవైపు సెలబ్రెటీలు వారు ప్రమోట్ చేసిన వీడియోలను సోషల్?మీడియా యాప్స్‌లో సర్క్యులేట్ చేస్తున్నారు. వారికి లక్షల సంఖ్యలో ఫాలోవర్స్ ?ఉండడంతో బెట్టింగ్? యాప్స్? వేగంగా జనాల్లోకి వెళ్లిపోతున్నాయి.

ఈజీమనీ వేటలో అనేకమంది బెట్టింగ్‌కి అడిక్ట్ అవుతున్నారు. లక్కు కలిసి వస్తుందనే ఆశతో లక్షల రూపాయలు బెట్టింగ్‌లకు తగలేస్తున్నారు. ఉన్నతోద్యోగుల నుంచి రోజుకూలీల వరకు, గృహిణుల నుంచి విద్యార్థుల వరకు చాలామంది ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు బానిసలవుతున్నారు. చివరకు లక్షల్లో కనిపిస్తున్న అప్పులను తీర్చే మార్గం కనిపించక..మరోవైపు సొంతవారికి ముఖం చూపించ లేక..బలవన్మరణాలకు పాల్పడుతున్నారు.

తెలుగురాష్ట్రాల్లో రోజుకో చోట వినిపిస్తున్న ఈ బెట్టింగ్ మరణాలు..అందర్నీ కలచివేస్తోన్నాయి. బెట్టింగ్ యాప్ దారుణాలపై భారీ యుద్ధమే చేసింది టీవీ9. దీంతో స్పందించిన తెలంగాణ ప్రభుత్వం..బెట్టింగ్ యాప్స్‌తో పాటు వాటిని ప్రమోట్ చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు మొదలు పెట్టింది. ఇప్పుడు ఈ వ్యవహారంలోకి ఈడీ కూడా ఎంటర్ అవడంతో బెట్టింగ్ ప్రమోటర్లకు చుక్కలు కనిపించడం ఖాయంగా కనిపిస్తోంది..



# ఉదయాన్నే టీ తాగుతున్నారా..? ఈ విషయం తెలిస్తే అస్సలు ముట్టరు..



నీరసం లేదా అలసటగా ఉన్నా.. తలనొప్పిగా ఉన్నా.. ఫ్రెండ్స్ నలుగురు కలిసి మాట్లాకుంటున్నా.. ఆఫీస్‌లో ఉన్నా.. బజారుకెళ్లినా.. ఇంకా బంధువుల ఇంటికి మనం వెళ్లినా.. లేదా చుట్టాలే మన ఇంటికొచ్చినా.. టీ (చాయ్) కచ్చితంగా ఉండాల్సిందే.. మనల్ని రిఫ్రెష్ చేసే టీ.. గురించి మనం ఎంత మట్లాడుకున్నా తక్కువే.. ఇలా.. భారతదేశంలో టీ లేకుండా రోజు ప్రారంభం అసంపూర్ణంగా పరిగణించబడుతుంది. చాలా మంది ఉదయం నిద్రలేచిన వెంటనే ఒక కప్పు టీ తాగడానికి ఇష్టపడతారు. కానీ ఉదయం ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల మీ ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా..? ఒకవేళ పరగడుపున టీ తాగితే.. ఏం జరుగుతుంది..? ఇది కడుపులో ఆమ్లాన్ని పెంచుతుందా? అంటే.. అవునని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.. ఉదయాన్నే టీ తాగే ఈ అలవాటు జీర్ణక్రియ %-% పేగు ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

ఉదయం టీ మీ మానసిక స్థితిని రిఫ్రెష్ చేయవచ్చు.. కానీ ఖాళీ కడుపుతో తీసుకుంటే, అది నెమ్మదిగా మీ జీర్ణవ్యవస్థకు హాని కలిగిస్తుంది. కాబట్టి, మీరు టీని ఇష్టపడితే, మీ ఆరోగ్యానికి హాని కలిగించకుండా ఆనందించడానికి సరైన సమయంలో %-% సరైన మార్గంలో త్రాగడం మంచిది.

ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల అసిడిటీ ప్రమాదం ఎందుకు వస్తుంది?

ఢిల్లీలోని ఎయిమ్స్ లోని గ్యాస్ట్రోలజీ విభాగం డాక్టర్ అనన్య గుప్తా ఖాళీ కడుపుతో టీ తాగితే ఏం జరుగుతుందో వివరించారు. మీరు ఉదయాన్నే మేల్కొన్నప్పుడు, మీ కడుపు ఖాళీగా ఉంటుంది.. ఇది ఒక విధంగా మీరు ఉపవాసం ఉన్నట్లు.. ఈ సమయంలో, కడుపులో ఉండే గ్యాస్ట్రిక్ రసం అంటే ఆమ్లం ఇప్పటికే చురుకుగా ఉంటుంది. మీరు ఈ సమయంలో టీ (ముఖ్యంగా పాల టీ) తాగితే, అది కడుపు ఆమ్ల స్వభావాన్ని మరింత పెంచుతుంది. ఇది ఆమ్లత్వం, గుండెల్లో మంట, గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలను కలిగిస్తుంది.

ఖాళీ కడుపుతో టీ తాగితే ఆకలి తగ్గుతుంది.

టీలో ఉండే కెఫిన్ %-% టానిన్ కూడా జీర్ణక్రియను దెబ్బతీస్తాయి. టానిన్ అనేది జీర్ణక్రియను నెమ్మదింపజేసే.. ఆకలిని అణచివేసే సమ్మేళనం. అందువల్ల, ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల కడుపులోని సహజ పొర దెబ్బతింటుంది.. ఇది తరువాత గ్యాస్ట్రిక్ సమస్యల అవకాశాలను పెంచుతుంది.

ఈ లక్షణాలు కనిపిస్తే.. టీ మీకు హాని కలిగిస్తుందని అర్థం.. జాగ్రత్తగా ఉండటం ముఖ్యం..

ఉదయం టీ తాగిన తర్వాత కడుపులో భారంగా అనిపించడం

గొంతులో ఆమ్లత్వం లేదా మండుతున్న అనుభూతి

ఆకలి లేకపోవడం లేదా ఆహారం పట్ల విరక్తి

మధ్యాహ్నం వరకు కడుపులో గ్యాస్ %-% ఉబ్బరం

ఈ లక్షణాలు పదే పదే కనిపిస్తే, మీరు ఉదయం టీ తాగే అలవాటు మీ కడుపుకు మంచిది కాదని అర్థం కావచ్చు.

ఆమ్లతను ఎలా నివారించాలి?

టీ తాగే ముందు తేలికైనది ఏదైనా తినండి.. ఉదాహరణకు నానబెట్టిన బాదం, అరటిపండు లేదా ఎండిన టోస్ట్ వంటివి.

కెఫిన్ తక్కువగా ఉండే హెర్బల్ టీ లేదా గ్రీన్ టీ వంటి ఎంపికలను ఎంచుకోండి.

ఉదయం లేవగానే గోరువెచ్చని నీరు లేదా నిమ్మకాయ నీరు తాగడం వల్ల కడుపు ప్రశాంతంగా ఉంటుంది.

మీరు టీ తాగాల్సి వస్తే, అల్పాహారంతో లేదా తర్వాత తాగడం మంచిది.



# బ్రెయిన్ షార్ప్ గా ఉండాలంటే ఇలా చేయండి..

ప్రతి ఒక్కరూ తమ పనుల్లో మెరుగుపడాలంటే మెదడు చురుకుగా ఉండాల్సిందే. రోజూ కొన్ని అలవాట్లను నెమ్మదిగా పాటిస్తే మన తెలివిని పెంచుకోవడం సాధ్యమే. ఇవి చిన్న మార్పులుగా కనిపించినా.. దీర్ఘకాలంలో మీ వ్యక్తిత్వాన్ని మార్చేస్తాయి. ఆ కొన్ని అలవాట్ల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.

ధ్యానంప్రతి రోజూ పది నుంచి పదిహేను నిమిషాలు ధ్యానం చేయడం వల్ల మనసు ప్రశాంతంగా మారుతుంది. దీని వల్ల మన దృష్టి మరింత పెరుగుతుంది. శరీరంతో పాటు మెదడుకు కూడా విశ్రాంతి లభిస్తుంది. ప్రత్యేకంగా కార్టెక్స్ అనే మెదడు భాగం ధ్యానం వల్ల మెరుగుపడుతుంది. ఇది మన ఆలోచనా శక్తికి మూలం. రోజూ ఉదయం లేదా రాత్రి నెమ్మదిగా కూర్చొని శ్వాసపై.. చుట్టూ ఉన్న శబ్దాలపై దృష్టి పెట్టడం మంచి మార్గం.

వ్యాయామం ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు నడవడం, జాగింగ్ చేయడం లేదా శరీరానికి సరిపోయే ఏదైనా వ్యాయామం చేయడం మెదడుకు కూడా చాలా మంచిది. వ్యాయామం వల్ల శరీరంలో రక్త ప్రసరణ పెరుగుతుంది. దీని వల్ల మెదడుకు ఆక్సిజన్ బాగా అంది.. మనసు ప్రశాంతంగా, ఉత్సాహంగా ఉంటుంది. మెదడు చురుకుగా ఉండాలంటే శరీర కదలిక చాలా అవసరం.




# పేరుకు పగోడే అయినా బూమ్రా గురించి ఉన్నది ఉన్నట్లు చెప్పాడు..

పాకిస్థాన్ స్టార్ పేస్ బౌలర్ షాహీన్ షా అఫ్రిది భారత స్పీడ్ స్టార్ జస్ప్రీత్ బుమ్రాను ఆకాశానికెత్తేశాడు. భారత పేసర్‌ను కంప్లీట్ బౌలర్ అని అభివర్ణిస్తూ, ప్రపంచంలోనే ఉత్తమ బౌలర్‌గా ప్రకటించాడు. పాకిస్థాన్ పేసర్ అఫ్రిదికి సంబంధించిన ఒక వీడియో ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది. అందులో అతను బుమ్రాకు 10కి 10 మార్కులు ఇస్తూ కనిపించాడు. పాకిస్థాన్ టీ20 కెప్టెన్‌గా కూడా వ్యవహరించిన అఫ్రిదిని, బుమ్రాకు 10కి ఎన్ని మార్కులు ఇస్తారని అడగగా, 10 మార్కులు అని సమాధానం చెప్పాడు. కారణం అడిగినప్పుడు అఫ్రిది మాట్లాడుతూ.. నిజానికి తను ప్రస్తుత కాలంలో బెస్ట్ బౌలర్. నా అభిప్రాయం ప్రకారం, అతను ప్రస్తుత ప్రపంచంలోనే అత్యుత్తమ బౌలర్ అని చెప్పాడు.

31 ఏళ్ల జస్ప్రీత్ బుమ్రా టెస్ట్, వన్డే, టీ20%ొ% ఇలా క్రికెట్‌లోని మూడు ఫార్మాట్‌లలోనూ తనదైన ముద్ర వేశాడు. అతని గణాంకాలు చూస్తేనే అతను ఎంత గొప్ప బౌలరో అర్థమవుతుంది. ఇప్పటివరకు 46 టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన బుమ్రా, ఏకంగా 210 వికెట్లు తీశాడు. ఈ క్రమంలో అతను 14 సార్లు ఒకే ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు పడగొట్టి తన సత్తా చాటాడు. వన్డేల విషయానికి వస్తే, 89 మ్యాచ్‌లలో 149 వికెట్లు తీశాడు. ఇక టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో 70 మ్యాచ్‌లు ఆడి 89 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు.తాజా సిరీస్‌లో జస్ప్రీత్ బుమ్రా మొదటి టెస్ట్ మ్యాచ్‌లో ఒక ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు తీశాడు. అయితే, లీడ్స్ టెస్ట్‌లో భారత్ ఓడిపోయింది. ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన రెండో టెస్ట్‌లో అతను ఆడలేదు. లార్డ్స్ టెస్ట్‌లో జరుగుతున్న మూడో టెస్టులో ఆడుతున్నాడు. 2024-25 బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో జస్ప్రీత్ బుమ్రా ఆస్ట్రేలియాపై అన్ని 5 టెస్ట్ మ్యాచ్‌లలో ఆడి, 32 వికెట్లు పడగొట్టాడు. 2024లో అతను అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీశాడు. గతేడాది ఐసీసీ అతనికి క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ , టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డులను అందించింది.

బుమ్రా 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో లోయర్ బ్యాక్ ఇంజ్యూరీ కారణంగా ఆడలేకపోయాడు. ఈ కారణంగా అతను ఐపీఎల్ 2025 ప్రారంభ మ్యాచ్‌లలో కూడా ముంబై ఇండియన్స్ తరపున ఆడలేకపోయాడు.

# చరిత్ర సృష్టించిన హర్మన్‌ప్రీత్ కౌర్.. మిథాలీ రాజ్ రికార్డు సమం



మాంచెస్టర్‌లో జులై 9న జరిగిన నాల్గవ టీ20%×% మ్యాచ్‌లో భారత మహిళల జట్టు ఇంగ్లాండ్‌పై ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించి, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 3-1 ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్?కు జీవితంలో మర్చిపోలేని విధంగా మారింది. ఆమె గతంలో మిథాలీ రాజ్ పేరిట ఉన్న ఒక ఆల్-టైమ్ మ్యాచ్‌ల రికార్డును సమం చేసింది. హర్మన్‌ప్రీత్ కౌర్ ఇప్పుడు భారత్ తరపున 333 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడింది. ఇది మిథాలీ రాజ్‌తో సమానంగా భారత మహిళా క్రికెటర్‌కు అత్యధిక మ్యాచ్‌లు. మరో ఒక్క మ్యాచ్ ఆడితే, ఆమె భారత మహిళల క్రికెట్ చరిత్రలో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన క్రీడాకారిణిగా నిలవనుంది. 36 ఏళ్ల హర్మన్‌ప్రీత్ 2009 మార్చి 7న అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసింది.

హర్మన్‌ప్రీత్ కౌర్ భారత క్రికెట్‌లో ఆల్‌రౌండర్‌గా కొనసాగుతోంది. బ్యాట్, బంతి రెండింటితోనూ ఆమె అదరగొడుతుంది. ఇప్పటివరకు ఆడిన 6 టెస్టు మ్యాచ్‌లలో 200 పరుగులు చేసింది. ఇందులో ఆమె అత్యధిక స్కోరు 69. బౌలింగ్‌లో 12 వికెట్లు తీసింది. వన్డేల విషయానికి వస్తే, 146 మ్యాచ్‌లలో 3943 పరుగులు సాధించింది. ఇందులో 6 సెంచరీలు, 19 అర్ధ సెంచరీలు ఉన్నాయి. ఆమె అత్యుత్తమ వ్యక్తిగత స్కోరు 171 నాటౌట్. వన్డేల్లో 31 వికెట్లు పడగొట్టింది.ఇక టీ20 ఫార్మాట్‌లో, 181 మ్యాచ్‌లలో 3639 పరుగులు చేసింది. ఇందులో ఒక సెంచరీ, 14 అర్ధ సెంచరీలు ఉన్నాయి. టీ20లలో 32 వికెట్లు కూడా తీసింది.

టాస్ గెలిచిన ఇంగ్లాండ్ మొదట బ్యాటింగ్ ఎంచుకొని 126 పరుగులు చేసింది. దీనికి బదులుగా భారత జట్టు 17 ఓవర్లలో కేవలం నాలుగు వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించింది. హర్మన్‌ప్రీత్ 26 పరుగులు చేసి భారత్ సిరీస్ గెలవడంతో సాయపడింది.నాల్గవ టీ20%×% లో మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 126 పరుగులు చేసింది. ఓపెనర్ సోఫీ డంక్లీ 19 బంతుల్లో 22 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. బౌలింగ్‌లో భారత్ తరపున రాధా యాదవ్ అద్భుత ప్రదర్శన చేసింది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..